# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 14, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు


## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

2లో...



# గెజిటెడ్ హోదాకై నిరీక్షణ



**వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారుల ఎదురు చూపులు**

**ప్రతిపాదనలు పంపి సంవత్సరాలు గడుస్తున్న వైనం**

**పిఆర్సీలో 146 జిఓ ద్వార మల్టి జోన్ గెజిడెట్ పోస్టుగా అమోదం**

**రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో మార్లు సిఎం కేసిఆర్, మంత్రులకు వినతులు**

**ప్రభుత్వం కనికరించాలని వేడుకోలు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపి సంవత్సరాలు గడుస్తున్నా నూతన 2020 పిఆర్సీలో 146 జిఓ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొందినటువంటి వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులను ప్రభుత్వం సంవత్సరాలు తరబడిగా గెజిటెడ్ హోద కల్పించక పోవడంతో నిరీక్షిస్తూ మనోవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో 210 మంది వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులు పశువైద్య పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్నారు.

2 లో..

## కొండగట్టు అంజన్న ఆలయంలో దీపోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత



2లో...

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంను బుధవారం ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా కవిత ముందుగా శ్రీ బేతాళ స్వామివారి ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతే కాకుండా ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ అమ్మవారి సన్నిధిలో కూడా ఆమె ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన దీపోత్సవంలో పాల్గొని మహిళా నాయకులతో కలిసి దీపాలను వెలిగించారు.

## రుణమాఫీ గురించి రైతులకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో రుణమాఫీ గురించి రైతులకు పూర్తి సమాచారం అందించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంఓల రైతుల రుణమాఫీపై బ్యాంకర్లు, ఏఓలతో సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి నిర్వహించారు.



16లో...

## ప్రజల ఆరోగ్య విషయంలో దేశానికే ఆదర్శం తెలంగాణ

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు. బుధవారం రోజున భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వర్చువల్ విధానం ద్వారా ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని, దేశ ప్రజలందరూ వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు.



2లో...

# కొండగట్టు అంజన్న ఆలయంలో దీపోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి..





ఆలయ అర్చకులు ఆలయంలో శంకు చక్ర పట్టవర్ధన ఆకారంలో ఏర్పాటు చేసిన దీపాలతో అలంకరణ చేశారు. ఆలయ ధ్వజ స్తంభం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక దీపాలను అలంకరించి, రామ లక్ష్మణ జానకి... జై బోలో హనుమాన్ కి నినాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జడ్పి చైర్మన్ దావ వసంత, ఆర్థిక కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్, మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, మల్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, కొండగట్టు ఈవో వెంకటేష్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సాగర రావు, ధర్మకర్తల మండలి సభ్యులు జున్ను సురేందర్, కొంక నర్సయ్య, ప్రవీణ్, లింగ గౌడ్, నాయకులు అల్వేని కోటేశ్వర్ రావు పాల్గొన్నారు.

**టిఆర్ఎస్ నాయకుల నిరసన...:** కవిత పర్యటన సందర్భంగా పోలీసులు వివరించిన తీరు పట్ల బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర మండలాలకు చెందిన నాయకులను కవితతో పాటు ఆలయంలోకి పంపించిన పోలీసులు స్థానిక నాయకులను, సర్పంచ్ ను, మండల ప్రజా ప్రతినిధులను అడ్డుకోవడంతో పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. తర్వాత కొద్ది సేపటికి పోలీసులు మల్యాల ఎంపిపి, జడ్పిటిసి ముత్యంపేట సర్పంచ్ తో పాటు ఇతర నాయకులను ఆలయంలోని రమ్మని కోరినప్పుడు ససేమిరా ఒప్పుకోలేదు. స్థానిక నాయకులకు అవమానం జరిగిందంటూ వారు నిరసన వ్యక్తం చేయడంతో విషయం తెలుసుకున్న కవిత అనుచరులు వెంటనే వారిని లోపటికి అనుమతించాలని ఆదేశించడంతో తిరిగి వారిని ఆలయంలోకి పంపించారు.

**కవిత గుడిలో....** నాయకులు గెస్ట్ హౌస్ వద్ద ఎదురుచూపులు..: కవిత మొదటగా బేతల స్వామి గుడి వద్ద స్వామివారి దర్శించుకునే కార్యక్రమంలో పాల్గొనగా అంతకు ముందే కవిత రాక కోసం ఆలయ పాత గెస్ట్ హౌస్ వద్ద ఎమ్మెల్యే రవి శంకర్ తో పాటు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు వేచి ఉన్నారు. కవిత కొండగట్టుకు మొదట చేరుకుని స్థానిక నాయకులు కలిసిన అనంతరం ఆలయంలోకి వెళ్తారని భావించి అందరూ ఆమె కోసం ఎదురుచూస్తు ఉండగా బేతలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న నాయకులు కంగుతిని అక్కడి నుండి వెంటనే ఆమె వద్దకు చేరుకున్నారు. కవిత వచ్చిన విషయాన్ని ఆలయ అధికారులు, అర్చకులు కనీసం ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా మధ్య జరిగిన దూరం పట్ల అసహనం వ్యక్తం చేశారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి..



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజున భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం చివరి రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మాగుణం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, నిలువెత్తు బంగారం, కోడెమొక్కులు తలనీలాలు సమర్పించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు...** మాస శివరాత్రిని పురస్కరించుకొని బుధవారం ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం గావించారు. ఆలయ అద్దాల మండపంలో రుద్రహోమం, పూర్ణాహుతి గావించారు. పరివార దేవతార్చనలు చేశారు. సాయంత్రం కల్యాణ మండపంలో స్థానచార్యులు అప్పల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు.

# గెజిటెడ్ హోదాకై నిరీక్షణ

మొదటి పేజీ తరువాయి..

కాగా గత 17 ఏళ్లగా వీరు వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులుగా వివిధ జిల్లాలోని పశు వైద్య సబ్ సెంటర్ల యందు విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టినటువంటి గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. అంతేకాకుండా గొర్రెలపై ఆధారపడిన గొల్లకురుమ యాదవులకు సూచనలు అందజేస్తూ వాటి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గొల్లకురుమల యాదవుల అభివృద్ధికై పాటుపడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గొర్రెల పంపిణీ పథకాన్ని విజయవంతం చేయడంతోపాటు, పశువులకు వ్యాక్సినేషన్, పశుగ్రాస విత్తనాలు పెంపొందించి రైతులకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. పశువైద్య శాఖలో పనిచేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులకు 43480/ 118230 ద్వారా గెజిటెడ్ పే స్కేలు పొందినప్పటికీ గెజిటెడ్ హోదా రాకపోవడంతో మనోవేదన చెందుతున్నారు. వీరితో సమాన పేస్కేలు పొంది గెజిటెడ్ హోద పొందుతున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ కో-ఆపరేషన్ శాఖ, అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్, అగ్రికల్చర్ శాఖ, పశువైద్య శాఖలో గెజిటెడ్ ఆఫీస్ మేనేజర్, జిల్లా గ్రంథాలయ సంస్థలో గ్రేడ్ 1 లైబ్రేరియన్, వైద్యశాఖలో డిప్యూటి హెల్త్ ఎడ్యూకేషన్ ఆఫీసర్, పంచాయితీ రాజ్ డిపార్ట్ మెంట్లో ఎక్స్టెన్షన్ ఆఫీసర్, ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్లో అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్, సబ్ ట్రెజరీ ఆఫీసర్లు గెజిటెడ్ హోదా పొందుతున్నారు. కాగా పేస్కేల్ ద్వారా నియామకం అయినప్పటికీ వివిధ శాఖల వారికి గెజిటెడ్ హోదా రావడం, వీరికి గెజిటెడ్ హోదా రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో మార్లు ప్రభుత్వానికి, సిఎం కెసిఆర్కు, మంత్రులకు, వినతి పత్రాల ద్వారా విన్నవించుకున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి గెజిటెడ్ హోదా కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.



**వెంటనే గెజిటెడ్ హోదా కల్పించాలి...**

**కందుకూరి పూర్ణచందర్,**
**తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్**
**జిల్లా అధ్యక్షులు, జగిత్యాల**



పశు వైద్య శాఖలో నిరంతరం 24 గంటలు పశు వైద్య సేవలు అందిస్తూ రైతులకు అందుబాటులో ఉంటున్నామని మేము గెజిటెడ్ పేస్కేలు పొందుతున్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్లకు గెజిటెడ్ హోదా కల్పించి తగు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వం గెజిటెడ్ హోదా కల్పించి న్యాయం చేయాలి

**బింగి సురేష్,**
**తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్,**
**రాష్ట్ర అధ్యక్షులు**



ప్రభుత్వం వివిధ శాఖల అధికారులతో పాటు మాకు కూడ గెజిటెడ్ పేస్కేలు ఇచ్చి గెజిటెడ్ హోదా ఇవ్వకపోవడంతో మనోవేదన చెందుతున్నామని ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి మాకు గెజిటెడ్ హోదా కల్పించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

# ప్రజల ఆరోగ్య విషయంలో దేశానికే ఆదర్శం తెలంగాణ

మొదటి పేజీ తరువాయి..






ఈ సందర్భంగా స్థానిక మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో దృశ్య మాధ్యమాన్ని కలెక్టర్, అధికారులు, మెడికోలు, తదితరులు తిలకించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏ ఒక్కరినీ కూడా వదిలివేయకుండా ఈ కార్యక్రమం కింద ఆరోగ్య సేవలు పొందాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్య సేవలకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, పల్లె, పట్టణ దవఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి జిల్లాలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. టి-హబ్‌లను ఏర్పాటు చేసి 134 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో నిరంతర వైద్య సేవలందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నాణ్యమైన సేవలందిస్తూ రాష్ట్రస్థాయిలో జిల్లాను అగ్రభాగాన నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం అవయవదానంపై హాజరైన వారందరితో ప్రతిజ్ఞ నిర్వహించారు. టిబి వ్యాధిగ్రస్తులకు భోజన కిట్లను పంపిణీచేసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్. రాజేశ్వర్(కోరుట్ల), అజయ్‌రెడ్డి (జగిత్యాల), లను శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, ఇతర వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, జిల్లా అధికారులు, మెడికోలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీ గురించి రైతులకు అవగాహన కల్పించాలి

మొదటి పేజీ తరువాయి..



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే శనివారం 76 క్లస్టర్లలోని రైతు వేదికలలో ఆయా మండల ఏఓలు, ఏఈఓలు, బ్యాంకు ప్రతినిధులు సమావేశాలను ఏర్పరచి రుణమాఫీపై రైతులకు అవగాహన కల్పించాలని, వారికి ఉన్న సందేహాలను నివృత్తి పరచవలసిందిగా ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో 49,544 రైతుల ఖాతాలలో రూ.461 కోట్ల రుణమాఫీని జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లాలో, లబ్ధత, అవసరాల గురించి చర్చించారు. ఆయిల్ ఫామ్ రైతులను మరింత ప్రోత్సహించి పంట మార్పిడి కొరకు పెద్ద రైతులకు వివిధ వేదికల ద్వారా సమావేశాలను ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ పంట విశిష్టతను తెలియజేయాలన్నారు. ఎక్కువ విస్తీర్ణాన్ని పెంచేలా అగ్రికల్చర్ అధికారులు, లోహియా కంపెనీ అధికారులను, ఏఓ, ఏఈఓలను ఆదేశించారు. పంటను నాటిన 30 సంవత్సరాల వరకు దిగుబడి లాభం వస్తుందని, అందుకు ఖచ్చితమైన మార్కెటింగ్ ఉంటుందనే విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ దిశగా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో తగిన యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయధికారి శ్రీధర్, ఉద్యాన్యవనశాఖ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం ఆంజనేయులు, ఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# డీజేలు పేడితే కేసులే..!

**-తహసీల్దార్ ఎదుట డీజే యజమానుల బైండోవర్ -ఉపాధి కొల్పోతున్న డీజే యజమానులు -పోలీసులు సహకరించాలంటున్న యజమానులు**



కోనరావుపేట,ప్రభాతవార్త

పల్లెల్లో డీజేల శబ్ధం వినిపిస్తే చాలు వెంటనే యజమానుల పై కేసులే అంటున్న పోలీసులు. లక్షలు వెచ్చించి డీజేలను కొనుగోలు చేసిన యజమానులు ఆందోళనకు గురి అవుతున్నారు. పండుగలకు, వివిధ కార్యక్రమాలకు డీజే పర్మిషన్ లేదంటూ పోలీసులు డీజే యజమానుల పై ఉక్కుపాదం మోపుతున్నారు. దీంతో తమకు ఉపాధి పోతుందనీ యజమానులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా, అందులో దాదాపుగా అన్ని గ్రామాల్లో డీజేలు ఉన్నాయి. వాటిని పలుకార్యక్రమాలతో పాటు, వివాహాది శుభకార్యాలకు ఏర్పాటు చేసి, ఉపాధి పొందుతున్నారు. అయితే పోలీసులు మాత్రం రాత్రుల్లో గ్రామాల్లో డీజేల ఏర్పాటుతో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనీ, అందుకే వాటిని పూర్తిగా నిషేదించేందుకు చర్యలకు ఉపక్రమించింది. అందులో భాగంగా కోనరావుపేట మండల వ్యాప్తంగా ఉన్న డీజే యజమానులను బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ఎదుట ఎస్సై అంజనేయులు బైండోవర్ చేశారు. కాగా ఆయా కార్యక్రమాలకు డీజేలు లేకపోతే మండలమంతా మూగపోయినట్లు అవుతుందని పలువురు భావిస్తున్నారు. అదేవిధంగా లక్షల పెట్టుబడి పెట్టి, డీజేలను ఏర్పాటు చేయకుండా మూలకు వేస్తే, తమ ఉపాధి పోయి, కుటుంబ పోషణ భారమయ్యే పరిస్థితి నెలకొంటుందని వారు వాపోయారు. ఇప్పటికైనా పోలీస్‌లు మరోసారి ఆలోచించి, డీజేల ఏర్పాటుకు అనుమతి కల్పించి, తమకు తిరిగి ఉపాధి పొందేందుకు సహకరించాలనీ ఎస్సై అంజనేయులను డీజే మండల సంఘం నాయకులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నట్లు ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన పుట్ట చంద్రశేఖర్‌కు చెందిన టీఎస్ 23 టీ8430 నెంబర్ గల ట్రాక్టర్‌లో మూలవాగు నుంచి తరలిస్తుండగా పట్టుకోని, పోలీస్‌స్టేషన్ తరలించినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంజనేయులు వివరించారు.

### బట్టల వ్యాపారి ఆత్మహత్య


కమాన్‌పూర్-ప్రభాతవార్త



మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన బొమ్మేడి రవి అనే బట్టల వ్యాపారి బుధవారం ఉదయం ఇంటి ఆవరణలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు సంఘటనకు సంబందించిన వివరాలు తెలిపిన ప్రకారం జూలపల్లి గ్రామానికి చెందిన బొమ్మేడి రవి కి కమాన్‌పూర్ మండల కేంద్రంలో బట్టల షాపు కలదు. అట్టి వ్యాపారం అవసరాల కోసం 40 లక్షలు అప్పుచేశాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు 20 రోజుల క్రితం హైదరాబాద్ కి వెళ్ళి అత్మహత్య చేసుకుంటానని చెప్పాడని అప్పులు కట్టుకొమని అన్నాడని తెలిపారు. అప్పటి నుండి రవి ఇంట్లోనే ఉంటున్నాడు. భార్య అన్నపూర్ణ గుడికి వెళ్ళగా, కుమారుడు అభినయ్ బట్టల దుకాణానికి వెళ్ళాడు. ఇంట్లో రవితో పాటు కూతురు సౌమ్య ఇద్దరు ఉన్నారు. కూతురు ఇంట్లో ఉండగానే రవి బయటకు వచ్చి ఇంటి ఆవరణలోని చేదబావి దూలానికి చున్నీతో మెడకు ఉరి వేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవి అప్పులబాధ, అనారోగ్యం కారణంగానే మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తమకు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని కుమారుడు అభినయ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంభ సభ్యుల పిర్యాదు మేరకు కమిన్‌పూర్ ఎస్సై బేతి రాములు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### నల్లబ్యాడ్జీలతో టిడిపి నాయకుల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టను నిరసిస్తూ రామగుండం నియోజక వర్గ టిడిపి నాయకులు గోదావరిఖని చౌరస్తాలోని గాంధీ విగ్రహం ముందు బుధవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నియోజక వర్గ ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష పూరితంగా చంద్రబాబును అరెస్ట్ చేయించారని అన్నారు. మేధావులు, అన్ని పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ముక్తకంఠంతో దీన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రజలందరూ దీన్ని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కోటగిరి పాపయ్య, సంగేపు రాజు, చల్లా రవీందర్, చిటికెల రాజలింగం, ఎర్రం అంకిరెడ్డి, ఉండబోయిన ఓదెలు, నరెడ్డి స్వరాజ్యం, కోసి నర్మద, మాటేటి లక్ష్మి తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌తో జూనియర్ లైన్‌మెన్‌కు తీవ్రగాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ సబ్‌స్టేషన్ పరిధిలో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న శ్రీధర్ మంగళవారం రోజున జరిగిన విద్యుత్ షాక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే 11కేవీ లైన్ ఏజీఎల్ ఫీడర్2లో ఎల్‌సీ తీసుకొని ఫ్యూజ్ వేసే క్రమంలో సిబ్బంది నిర్లక్షం వలన విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి ఒళ్ళంతా కాలిపోయి శ్రీధర్ కింద పడిపోయాడు. సంఘటన జరిగిన సమీపంలో ఉన్న స్థానిక రైతులు అక్కడికి చేరుకొని అతడిని వెంటనే హాస్పిటల్‌కు పంపించారు. ప్రస్తుతం బాధితుడు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు, ప్రాణాప్రాయం తప్పిందని చిగురుమామిడి సెక్షన్ ఏఈ ప్రకాశం తెలిపారు. గతంలో ఇదే బాధితుడు విద్యుత్ షాక్‌తో తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. ఎల్‌సీ తీసుకొని శాఖపర పనులు చేస్తుండగా సిబ్బంది నిర్యక్షం వలనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు సమాచారం.

## ఎంపిడివో, ఎంపివో ను సన్మానించిన ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్



శంకరపట్నం, ప్రభాత వార్త: మహాత్మ గాంధీ జాతీయ ఉపాధీ హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో నూతనంగా ఎంపిడివోగా బాధ్యతలు తీసుకున్న ఎంపిడివో నల్ల శ్రీవాణి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించినట్లు సంఘం మండల అధ్యక్షులు నేదురి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.... శంకరపట్నం మండలం ఎంపిడివో గా బాధ్యతలు తీసుకున్న నల్ల శ్రీవాణికి స్వాగతం పలికి, ఒక్క సంవత్సరంకు పైన ఇంచార్జీ ఎంపిడివో గా బాధ్యతలు నిర్వహించిన శంకరపట్నం మండల పరిషత్ ఎంపివో ఎండి. ఖాజాబషీరొద్దిన్ ను సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, మండల నాయకులు కలిశా, రాజ్ కుమార్, శంకర్, పద్మ, ఐలయ్య, రవి, చంద్రమౌళి, సత్యనారాయణ, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకుల్లో ఎమ్మెల్యే రసమయి, సుడా చైర్మన్ జివిఆర్



మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :

మండల పరిధిలోని లలితాపూర్ గ్రామానికిచెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెల్మారెడ్డి శారదసత్యనారాయణరెడ్డి కుమారరుడు ప్రవర్ధన్‌రెడ్డిసంగీత వివాహా రిసెప్షన్ వేడుకలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు మర్రి కొండయ్య దేవ సతీష్‌రెడ్డి, రామంచ గోపాల్‌రెడ్డి, రోడ్డ పృథ్వీరాజ్, పద్మజగన్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పారునంది కిషన్, ఎరకల శ్రీనివాస్‌గౌడ్, గడ్డి గణేష్, మర్రి శ్రీనివాస్, శామంతుల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నేత జన్మదిన వేడుకల్లో జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :

మండల పరిధిలోని చెంజర్ల గ్రామానికిచెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డి గణేష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని జివిఆర్ నివాసంలో బుధవారం నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు రామంచ గోపాల్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, గంగినేని ప్రశాంతిమల్లేశం, ఉపసర్పంచ్ నెల్లి మురళి, ఎంపీటీసీలు ఉండెంటి సులోచనశ్యామ్సున్, పిట్టల కవితమధు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పడాల శంకరయ్య, శాతరాజు యాదగిరి, శామంతుల శ్రీనివాస్, పారునంది కిషన్, గుర్రం కిరణ్‌గౌడ్, ఆడెపు రమేష్, దయ్యాల అనిల్‌గౌడ్, రవి పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మైలారపు రాం బాబును, అతని తండ్రి మైలారపు లింబాద్రిని కౌన్సిలర్లు లంక గంగాధర్, అంగడి పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకుడు ద్యావనపల్లి రాజారాం బుధవారం మార్యద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

**CHANGE OF NAME**
**I, Maidam Mahesh, S/o Maidam Sitaramulu,** Age (32) years, Occ: Labour, student, R/o H.no. 2-1-121, Chinnapur Village, Buggaram Mandal, Jagtial District, shall henceforth be known as **Maidam Mahesh, S/o Seetharamulu, Date:12-09-2023. MAIDAM MAHESH**

# ముదిరాజులకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీకే మద్దతు

**- ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కుమారస్వామి,కనకయ్య**

మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13 :



రానున్న ఎన్నికల్లో ముదిరాజ్ సంఘం నాయకులకు ప్రాధాన్యత ఇచ్చిన రాజకీయ పార్టీకే పూర్తిగా మద్దతు తెలుపుతామని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పెసరు కుమారస్వామిముదిరాజ్, మాల కనకయ్య ముదిరాజ్ తెలిపారు. బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్ హాల్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ ల చైతన్య సదస్సు, ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కీసరి సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మండల ర్యాలీగా బయలుదేరి పల్లెమీద బస్టాండ్ నుండి తూర్పు దర్వాజ సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్ కు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పెసరు కుమారస్వామిముదిరాజ్, మాల కనకయ్యముదిరాజ్లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60లక్షల జనాభా కలిగిన ముదిరాజులకు బిఆర్ఎస్ ఒక్క ఎమ్మెల్యే టికెట్ సీటు కూడా ఇవ్వకుండా అవమానించిందన్నారు. ముదిరాజులను బీసీ డి నుండి ఏ లో కలపాలని ముదిరాజులు ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ముదిరాజుల హక్కుల సాధనకోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఎరవేని రామాంజనేయులు, కునాచుల మహేందర్, నెల్లి శంకర్ముదిరాజ్, కీసర సంపత్ముదిరాజ్, మామిడి తిరుపతిముదిరాజ్, చొప్పరి రాం చంద్రం, కూన శంకర్ముదిరాజ్, బైక రాజమౌళి, బొజ్జ తిరుపతి, మామిడి సతీష్, రాగుల మొండయ్య, గట్టు శ్రీధర్, పల్లె రాజశేఖర్, పిట్టల మధు, బోయిని వెంకటేష్, గూడెల్లి ఆంజనేయులు, అక్కర పోచయ్య, నెల్లి మురళి, వప్పు సమ్మయ్య, గొల్ల శ్రీనివాస్, కుడుముల నాగరాజు, గొడుగు నర్సయ్య నెల్లి శ్రీనివాస్, నియోజకవర్గంలోని ముదిరాజ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవ చేసిన అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను విస్మరించడం సరికాదని, వారి డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలో గత మూడు రోజుల నుండి అంగన్వాడీలు స్థానిక ఆర్డీఓ కార్యాలయం సమీపంలో సమ్మె చేపడుతున్నారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె అనేది వారి కనీస హక్కుల కోసం పోరాడుతున్నా శాంతియుత ఉద్యమమన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటి నుండి కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ తొత్తులు తప్ప ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకు కేసీఆర్ పాలన అనేది శాపంలా మారిందన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి, లీడర్లు హిమగిరి, విజయలతో పాటూ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్గౌడ్, నాయకులు నయీం, సత్యనారాయణ, మహిపాల్, నర్సయ్య, రిజ్వాన్, ముజీబిత్, జబ్బార్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్కు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత సముదాయంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ -2023 గ్రామ పంచాయితీలకు అవార్డు ప్రధానోత్సవం బుధవారం చేపట్టారు. 2వేల జనాభా లోపు గల కేటగిరిలో కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు ఎంపికకాగా అట్టి అవార్డును రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సర్పంచ్ యాదగిరి అమ్మాయి, ఉప సర్పంచ్ జంగిలి గంగనర్సయ్య, కార్యదర్శి పృథ్వీ, నాయకులు శ్రీనివాస్రావు, అశోక్రావు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీయం, సీసీలు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :



ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ,గుండెపోటుతో మరణించిన ఓ వ్యక్తి అంత్యక్రియల కోసం అదే గ్రామానికి చెందిన బారాస నాయకులు రూ.10,500/- ఆర్థికసాయం అందించారు.వివరాలిలా ఉన్నాయి.ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కొక్కుల రాజేశం (47) గుండెపోటుతో మరణించారు.అతనికి భార్య,ఇద్దరు కుమారులు ఉండగా ఆర్థికంగా పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు సైతం ఖర్చు పెట్టలేని స్థితిలో ఉన్నారు.మృతుని కుటుంబ దీనస్థితిని గమనించిన బారాస నాయకులు అంత్యక్రియల కోసం ఇట్టి సాయం అందించారు.ఈ కార్యక్రమంలో అక్కనపెల్లి బాబు,రెడ్డవేణి సత్యం,షేర్ల రాజేశం,చక్రాల శ్రీనివాస్,గుంపుల రమేష్,వేణు,సుధాకర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల వెన్నంటే టిబిజికెఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల వెన్నంటే టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు అన్నారు. సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రటరీ ముదిగిరి మల్లేష్ ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్ మెంట్ లోని కార్మికులు కమలాకర్, కొప్పుల రాజు, పోగుల స్వప్న తదితరులు టిబిజికెఎస్లో చేరారు. గోదావరిఖని ప్రధానచౌరస్తాలోని యూనియన్ కార్యాలయంలో ఆర్జీ 1 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు యూనియన్ కండువాల కప్పి యూనియన్లోకి ఆహ్వానించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, నూతన హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కేవలం టిబిజికెఎస్తోనే సాధ్యమని, దీన్ని గమనించే అనేక మంది టిబిజికెఎస్లో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కనకం శ్యాంసన్, వెంకటేష్, వడ్డెపల్లి శంకర్, దాసరిశ్రీనివాస్, తోట చంద్రయ్య, సుంకరి నారాయణ, దాసరి నర్సయ్య, దొరగాండ్ల మల్లయ్య, నేరెళ్ల సదయ్య, గుండ శ్రావణ్, చెలకలపల్లి శ్రీనివాస్, నాయిని శంకర్ తదితరులున్నారు.




## మండల బీజేపీ అధ్యక్షున్ని మార్చాలని రాష్ట్ర అధ్యక్షునికి ఫిర్యాదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల బీజేపీ అధ్యక్షుడు గంట అశోక్ను మార్చాలని కోరుతూ మండల బీజేపీ నాయకులు బుధవారం రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్రెడ్డికి ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపవాస దీక్షలో పాల్గొనడానికి వెళ్లిన మండల బీజేపీ నాయకులు మండల శాఖ అధ్యక్షుడి తీరుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర అధ్యక్షులు కిషన్రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, రాష్ట్ర బీజేపీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ ధర్మారావుకు ఫిర్యాదు చేశారు. మండల శాఖ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన ఏలాంటి కార్యక్రమాలు చేయడంలేదని, నాయకులను ఏలాంటి సమాచారం ఇవ్వడంలేదని, పార్టీకి కాకుండా ఒక వక్తికి పనిచేస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. అతని తీరుపై మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిపారు. తక్షణం అధ్యక్షున్ని మార్చాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మండల బీజేపీ ఉపాధ్యక్షుడు యోలేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఓబీసీ జిల్లా కార్యదర్శి మేకార్తి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు మురళి మోహన్గౌడ్, శ్రీనివాస్, రాజుకుమార్, రవీందర్, రాజిరెడ్డి, దేవరాజు, దేవయ్య, సందీప్రెడ్డి, గణేష్, నరేష్లతో పాలు పలువురు ఫిర్యాదు చేసిన వారిలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఐఎఫ్ఏ యూత్ ఆధ్వర్యంలో



రెనీ ఆస్పత్రి కరీంనగర్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరెండెంట్, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీంద్రచారి సుమారు 4వందల మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి, తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిడుగు రాధసందయ్య, రెనీ ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ అనుదీప్ బత్తిని, ఐఎఫ్ఏ యూత్ సభ్యులు పన్నాల అంజిరెడ్డి, గొడికె వినోద్, గట్ల అన్వేష్, పడకంటి క్రాంతి, తొట్ల మహేష్, ఎనుగందుల మనోజ్, తొగిటి శ్రీకాంత్, రేగుల లక్ష్మణ్, రామగిరి లక్ష్మణ్, ప్రేమ్, అశోక్, వినోద్, ఉపేందర్, దీపక్, మహేందర్, అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరి పరిస్థితి విషమం**

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఆటో ఢీకొన్న ఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగట్టు గ్రామానికి చెందిన ఆటో ఆముదాలపల్లి వైపుకు వెళ్తుండగా మార్గమధ్యంలోని మొలంగూర్ గ్రామంలో కరీంనగర్ వైపుకు వెళ్తున్న ఒక కారు ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మౌనదీక్ష

**- గాంధీ విగ్రహం ఎదుట టిడిపి నిరసన**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా జగిత్యాల టిడిపి నాయకులు గాంధీ విగ్రహం ఎదుట మౌనదీక్ష చేపట్టారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి వద్దగల గాంధీ విగ్రహం ఎదుట జగిత్యాల టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో టిడిపి నాయకులు దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహంకాళి రాజన్న మాట్లాడుతూ ఏపిలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఎఫ్ఐఆర్స్ ఉండవని అన్ని కుట్ర కేసుల న్నారు.చంద్రబాబు అరెస్టు రోజునే 37వ ముద్దాయిగా చేర్చడం ఎంత వరకు సమంజసం అని రాజన్న ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి చర్య తప్పు అని ఇరురాష్ట్రాల ప్రధాన పార్టీల నాయకులు విమర్శించినా పట్టించుకోవడం దురదృష్ట కరమన్నారు.ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు ఒరుగంటి భార్గవ్‌రామ్, కొండ శ్రీధర్ ,అక్కినపెల్లి కాశీ నాథం,బత్తుల కొండయ్య, భూమారెడ్డి,సోమానారాయణరెడ్డి,నక్క లక్ష్మణ్, కోయ బాలకృష్ణ, రంగు శ్రీనివాస్,ఆవుల రాయుడు,మగ్గిడి గంగా ధర్,వుప్పుల రవి, కందుకూరు తిరుపతి, జలేంధర్‌రెడ్డి, నర్సయ్య, రాజయ్యయాదవ్,రాజేష్,యండి బాబాలు పాల్గొన్నారు.



# ఎస్‌జిఎఫ్ వెల్గటూర్ మండల స్థాయి క్రీడా ఎంపికలు

**వెల్గటూర్,ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) వెల్గటూర్ మండల స్థాయి అండర్-14,అండర్-17 క్రీడా ఎంపికలు ఈనెల 14 నుంచి 15 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్‌లో నిర్వహిం చబడునని వెల్గటూర్ మండల విద్యాధికారి బత్తుల భూమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 14న అండర్-17 బాల బాలికలకు వాలీబాల్,కో-కో,కబడ్డీ,అథ్లెటిక్స్ విభాగాలలో ఎంపికలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.అండర్-17 ఎంపికలలో పాల్గొనే బాలబాలికలు 01/01/2007 తరువాత జన్మిం చాలని ఆయన తెలిపారు.అండర్-14 బాల బాలికలకు వాలీబాల్,కోకో,కబడ్డి,అథ్లెటిక్స్ విభాగాలలో పోటీలు ఈనెల 15న నిర్వహించ బడునని ఆయన తెలిపారు.ఈ పోటీలలో పాల్గొనేవారు 01/01/2010 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు.కబడ్డీలో పాల్గొనే అండర్-17 బాలబాలికలు 55 కిలోలు, అండర్-14 బాలురు 51 కిలోలు,బాలికలు 48 కిలోల బరువు ఉండాలని సూచించారు.వివరాలకు వెల్గటూర్ మండల ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య,ఫిజికల్ డైరెక్టర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్‌ను 9441431287 మొబైల్‌లో సంప్రదించాలని సూచించారు.క్రీడా ఎంపికలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు తమ వెంట పుట్టిన తేది ధృవీకరణ పత్రం,స్టడీ సర్టిఫికేట్లు వెంట తీసుకొని రావాలని ఎంఈవో తెలిపారు.పోటీలలో పాల్గొనే జట్లు 14వ తేదిన ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలని సూచించారు. వెల్గటూర్,ఎండపల్లి మండలాల పరిధిలోని ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని ఎంఈవో తెలిపారు.

# గ్రామాలలో పకడ్బందీగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలి

**-జాతీయస్థాయిలో అవార్డులు సాధించాలి**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తూ జాతీయ స్థాయికి ఎదిగి అవార్డులు సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కార్యాలయాల సమీకృత సముదాయాల సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయి 15 గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం శుభ పరిణామమని అన్నారు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా గ్రామాల స్థితిగతులు మారుతున్నాయని,ప్రజా ప్రతినిధులు,అధికారుల సమిష్టి కృషి,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతినెల గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.తద్వారా దేశానికే ఆదర్శవంతమైన గ్రామాలుగా కీర్తి సంపాదిస్తున్నాయని అన్నారు.మున్ముందు కూడా ఇదే కృషితో ప్రగతి సాధించి ఉత్తమ స్థానాలుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామ అభ్యుదయానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.గాంధీజి కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు.భావితరాల వారికి మంచి వాతావరణం అందించడం కోసం గ్రామాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించుకుం టున్నామని అన్నారు.వంద శాతం ఇంటివన్ను వసూళ్ల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఇటీవల కేంద్ర పరిశీలకుల బృందం జిల్లాలో పర్యటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.ఇదే స్ఫూర్తితో సర్పంచులు,గ్రామీణాభివృద్ధి అధికారులు పనిచేసి జాతీయ స్థాయి అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.వచ్చే వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను నెలకొల్పి పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.శాసనమండలి సభ్యులు ఎల్.రమణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొదటిస్థానం సాధించినందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు పోటీతత్వంతో పనిచేసి సాధించాలని అన్నారు.సమస్యలను సునాయసంగా పరిష్కరించేందుకు తోడ్పాటు అందిస్తామని,ప్రజలకు నాణ్యమైన సేవలు అందించినందుకే అవార్డులు రావడం నిదర్శ నమని అన్నారు.కోరుట్ల నియోజకవర్గ శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నాయని అన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పోటీతత్వంతో పనిచేసి భవిష్యత్తులో జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని అన్నారు.జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోనే మన జిల్లా రెండవ స్థానంలో అభివృద్ధి కార్యక్రమాలలో నిలవడం శుభపరిణామమని అన్నారు.ప్రజా ప్రతినిధుల సహకారం,అధికారుల పర్యవేక్షణ,ప్రజల భాగస్వామ్యం ద్వారానే ప్రగతి సాధించామని అన్నారు.అంతకుముందు పలు వురు అవార్డు పొందిన సర్పంచులు,వారి గ్రామాలలో చేపట్టిన కార్యక్రమాలపై వివరిం చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్రావ్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్,గ్రామీణాభివృద్ధి అధికారులు, సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచులు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సౌకర్యం కల్పించాలని ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలోని 11వ వార్డు మహిళలు బుధవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తంచేశారు. కాలనీలో బోరు చెడిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్న బోరును బాగు చేసిన దాఖాలాలు లేవని, మిషన్ భగిరథ నీళ్లు పూర్తి స్థాయిలో రావడంలేదని మహిలలు ఆవేదన వ్యక్తంచేశారు. కొద్దిపాటు వచ్చే మిషన్ భగిరథ నీళ్ల సైతం నాల్గు రోజులుగా రావడంలేదని, నీటికి పలు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెల కొందని మహిళలు వాపో యారు. తక్షణం బోరును బాగుచేసి మిషన్ భగిరథ నీళ్ల వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.






# మున్నూరుకాపు జిల్లా సంఘానికి స్థలానికై కవితకు వినతి

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్నూరుకాపులకు విద్యార్థి వినతి గృహానికి,సంఘ భవన నిర్మాణానికి స్థలం,నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ కవితకు తెలంగాణ మున్నూరుకాపు సంఘం కార్యదర్శి హరి అశోక్‌కుమార్,జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేందర్‌లు వినతిపత్రం సమర్పించారు.బుధవారం మ్యాంగో మార్కెట్ ఆవరణలో బిఆర్ఎస్ జగిత్యాల నియోజకవర్గం కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరుకాపు నాయకులు సమిండ్ల శ్రీనివాస్,చిట్ల రమణ,కూసరి అనిల్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలపై ఎమ్మెల్సీ కవితకు వినతి

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రాన్ని సమర్పించారు.బుధవారం జిల్లా కేంద్రంలో మ్యాంగో మార్కెట్‌లో జరిగిన బిఆర్ఎస్ జగిత్యాల నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కవితకు హరి అశోక్‌కుమార్ పెన్షనర్లకు ప్రతినెల మొదటి తేదినే పెన్షన్లు అందేలా చూడాలని,ఉద్యోగులను,పెన్షనర్స్‌కు పిఆర్సీ ప్రకటనకు డిఏల విడుదలకు,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందేట్లు,తదితర సమస్యలు ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె చేస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదు

**-సిఐటియు రాష్ట్ర పధాన కార్యదర్శి విజయలక్ష్మి**

**ధర్మపురి,ప్రభాతవార్త :**



సమస్యల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు,ఆయాలను అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు.ధర్మపురి మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు సమ్మె నిర్వహిస్తుండగా సమ్మె శిబిరాన్ని బుధవారం ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని ముందస్తుగా సంబంధిత మంత్రికి వినతిపత్రాలు అందించడం జరిగిందని,నిర్ణీత సమయంలో తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కొందరు అధికారులు అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొడుతున్నారని,ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం స్పందించి తమ సమస్యల్ని పరిష్కరించాలని కోరారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ని అందజేసిన ఎస్ఐ శ్రీధర్

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ లో కేశవపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కనకం కుమార్ అనే వ్యక్తి తన 20వేల ఫోన్ వన్ ప్లస్ ను ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు వచ్చి ఓదెల మల్లన్న ఆలయం దగ్గర పోగొట్టుకున్నాడు. దానిని అతను సిఈఐఆర్ అప్లికేషన్ లో అప్లై చేయగా దానిని పొత్కపల్లి పోలీసులు ట్రేస్ చేసి బుధవారం పొత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ బాధితునికి ఫోన్ అందజేశారు. బాధితుడు కుమార్ ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# హామీలను నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం

**-సాగనంపడానికి సిద్దంగా ఉన్న ప్రజలు**

**-బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పుప్పాల లింబాద్రి**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వంను రాబోయే ఎన్నికల్లో సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారాని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల లింబాద్రి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వరదలతో నష్టపోయిన రైతాంగానికి ఆదుకుంటామని ప్రభుత్వం చెపిపన ఎకరానికి పదివేల రూ.లు ఇస్తామని చెప్పి అట్టి సర్వే పూర్తి చేసి రెండు నెలలు గడుస్తున్న ఒక్క రైతుకు కూడా డబ్బులు ఇవ్వలేదని, దళిత బంధు, బిసి బంధుమైనార్టీ బంధులు టిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారాని అర్హులైన వారికి ఇవ్వడం లేదని రాష్ట్ర సిఎం బిసిలకు కేవలం 23 టికెట్లు ఇచ్చి చేతులు దులుపు కుంటు న్నారాన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులనుపర్మినెంట్ చేస్తానని చెప్పి ఇప్పటి దాకా ఆ ఊసే లేదని నిరుద్యోగులకు నిరుధ్యోగ భృతి అందజేస్తానని చెప్పి ఇప్పటి దాకా ఇవ్వలేదన్నారు. ఫీ రియంబర్స్‌మెంట్ హాస్టల్ విద్యార్తులకు మెస్ చార్జీలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాల ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మనోవేదనకు గురి అవుతున్నారాని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వక పోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారాని తెలిపారు. అలాగే ఋణమాఫీ ప్రకటించిన ప్రభుత్వం మొత్తం కేవలం 10శాతం మంది రైతులకే ఇప్పటి వరకు చేసిందని 15రోజులలో ప్రభుత్వం మిగతా రైతులకు ఋణమాఫీ చేయకపోతే బిఎస్పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు పూదరి నిశాంత్ కార్తీకేయ, బత్తుల లక్ష్మణ్, జాగర్ల రోజా, శేఖర్, గోరుమంతుల ప్రభాకర్, గొర్రె భీమన్న, మారంపెల్లి శ్రీధర్, బొబ్బిలి శేఖర్, నవీన్, గంగాధర్, వెంకటేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అసంతృప్తినిచ్చిన మంత్రి హామీలు

**-సమ్మెను మరింత ఉధృతం చేస్తాం**

**-రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్లను పరిష్కారించాలని సిఐటియు, ఏఐటియుసి సంఘాల జెఎసి ఆధ ్వర్యంలో ఈనెల 11 నుండి రాష్టంలో నిరవధిక సమ్మె చేస్తున్న తరుణంలో పోరాడే సంఘాలను చర్చలకు పిలకపోవడం అప్రజాస్వామికమని రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మళ్ళీ పాత పద్దతిలోనే అంగన్ వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసిడిఎస్ మంత్రి హామీలు ఇవ్వడం సరికాదని మంత్రి హామీలను సమస్యలను పరిష్కారం చేయకపోగా మరింత అసం తృప్తిని పెంచిం దన్నారు. సమస్యల పరి ష్కారం కోసం పోరాటంను మరింత ఉధృతం చేయాలని జెఏసి అంగన్‌వాడీ ఉద్యోగులకు పిలుపు నిస్తుందన్నారు. ఈనెల 12న ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అత్యంత దుర్మార్గమైన పద్దతిని అనుసరించి పోరాటంలో లేని సంఘాల వారితో చర్చలు జరిపారాని అతి ముఖ్యమైన డిమాండ్స్ ఉద్యోగ పర్మినెంట్, కనీసవేతనం పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం



గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫెట్స్, పెన్షన్ పెంపు తదితర డిమాండ్స్‌ను కూడా ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. బతికున్నప్పుడు కావాల్సిన సౌకర్యాలను కల్పించకుండా మృతి చెందిన తర్వాత దహన సంస్కారాలు నిర్వహిం చడానికి టీచర్లకు రూ. 20వేలు, ఆయాలకు రూ.10వేలు ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. మొత్తానికి మంత్రి చర్చలు అప్రజాస్వామికంగా జరిగాయని మళ్ళీ అంగన్‌వాడీ ఉద్యోగులను మోసం చేసే విధంగా హామీలిచ్చారాని తెలిపారు. ఈ మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రబుత్వం తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు.

## బిజెపిలో చేరిన ఆకుల లింగారెడ్డిని సన్మానించిన డా.రాఘవేందర్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీలో ఇటీవల చేరిన మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి హైదరాబాద్‌లో కోరుట్ల నియోజకవర్గం ప్రజా సేవకుడు, వైద్యుడు డా.రాఘవేందర్ రావు చిట్నేనిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా.రాఘవేంధర్‌రావు ఆకుల లింగారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి మీనా సుఖేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నరేంధర్‌రెడ్డి, లక్పతిరెడ్డి, మంచాల శివ, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ 2023 రాష్ట్ర అవార్డుకు ఎంపికైన వెల్లుల్ల, చింతలపేట్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 రాష్ట్ర అవార్డుకు మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, చింతలపేట గ్రామాలు ఎంపికయ్యాయి. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రామ పంచాయితీ అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ యాసిన్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావుతో కలిసి వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గూడూరి రజిని తిరుపతి, చింతలపేట గ్రామ సర్పంచ్ అర్చనలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంఘ ఉపాధ్యక్షుడిగా ఉదయ్ ప్రసాద్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కే ంద్రంలో ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న చిలువేరి ఉదయ్‌ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫార్మసిస్ట్‌ల అసోసియేషన్ సంఘ ఉపాధ్యక్షుడిగా బుధవారం నియమకమవ్వగా ఉదయ్ ప్రసాద్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందె ఉదయ్‌కుమార్, వైద్య సిబ్బంది శాలువతో బుధవారం సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ మేరకు వైద్యులు మాట్లాడుతూ ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫార్మసిస్ట్‌ల అసోసియేషన్ సంఘ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గర్వకారణమన్నారు. అనంతరం ఉదయ్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫార్మసిస్ట్‌ల అసోసియేషన్ సంఘ ఉపాధ్యక్షుడి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌కు, రాష్ట్ర ఫార్మసిస్ట్‌లకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. ఫార్మసిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ విజయభాస్కర్, పిహెచ్ఎన్ హేమ, సిబ్బంది రాజేంధర్, ల్యాబ్ టెక్నిషియన్ నరేష్, రఫి, సిబ్బంది అనిల్, నర్సయ్య, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తాం

మల్యాల, ప్రభాత వార్త:



సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న నిరవధిక సమ్మెను పరిష్కరించకుండానే ప్రభుత్వం అణిచివేయాలని చూస్తుందని, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ఆరోపించారు. బుధవారం మల్యాల మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.... అంగన్‌వాడీల సేవలు వినియోగిస్తున్న ప్రభుత్వం సిబ్బందిపై అధిక భారం మోపి అనేక ప్రభుత్వ కార్యాక్రమాలలో వినియోగిస్తుందని, పని భారంతో సతమతమవుతున్న ఉద్యోగుల పట్ల సమస్యలను పరిష్కరించకుండానే అణిచివేత ధోరణికి పాల్పడడం సరికాదని అన్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికై సిడిపిఒ ప్రాజెక్టు డైరెక్టర్ ఎమ్మెల్యేల ఇల్లు, కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెను చంద్రబాబు గుర్రాలతో దాడులు చేపించి చివరికి పతనమైన సంగతి తెలిసిందేనని, హక్కుల సాధనలో అంగన్‌వాడీలదే పై చేయి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారానికై సమ్మెను దశలవారీగా ఉధృతం చేస్తామని అన్నారు. నిరవధిక సమ్మె నోటిసు ఇచ్చి సమ్మెలో పాల్గొనప్పటికి అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టడం పై ఎవరు దొంగలో తేల్చాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల నాయకులు కటకం రజిత పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పీజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలను జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారం, బాల ఎల్యయ్యలు బుధవారం ప్రారంభించారు. మొదటి రోజు కబడ్డీ, కోకో, వాలిబాల్ పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండల క్రీడల కన్వీనర్ శ్యాంసుందర్, పీఈటీలు శ్రీనివాస్, నరేష్, భాను, మంజుల, స్వప్నలతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థీని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మండల స్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండల స్థాయి అథ్లెటిక్ పోటీలను పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ కోరెపు రవి జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు సర్పంచ్ కోరెపు రవి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాని ్న పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడలతో బంగారు భవిష్యత్‌ను యువత, విద్యార్థులు పొందాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు మెట్‌పల్లి కన్వీనర్ ఆశోక్, కొమురయ్య, మండలానికి చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

అంగన్‌వాడీ ఉద్యోగుల పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.అంగన్‌వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ వంటి తెలంగాణ వచ్చిన తరువాత ఉండవని అన్నారు.ఇప్పటి వారి సమస్యలు పరిష్కరించాలని రోడ్డుపై ధర్నాలు,నిరసనలు తెలిపిన సిఎం కేసిఆర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ధర్నాలు నిరసనలు తెలిపిన అరెస్టుల చేయడం జరుగుతుందని అన్నారు.మంత్రి కేటిఆర్ పోలీసుల పహారాల మధ్య పర్యటనలు చేయడం జరుగుతుందని అన్నారు.సమైక్య రాష్ట్రంలో అనుభవించిన కష్టాలు బాధలు స్వరాష్ట్రంలో సైతం అనుభవిస్తున్నాం అని అన్నారు. అంగన్‌వాడి ఉద్యోగులకు కనీస వేతనం అందించాలని అన్నారు.టీచర్లకు 10లక్షలు, హెల్పర్‌లకు 5లక్షలు అందించాలని అన్నారు.ఈ



కార్యక్రమంలో అంగన్‌వాడి జిల్లా అధ్యక్షురాలు చందన, మమత, పద్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేట రిజర్వాయర్‌కు మాజి ఎమ్మెల్యే కర్రోల నర్సయ్య పేరు ప్రకటించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్‌కు మాజి ఎమ్మెల్యే కర్రోల నర్సయ్య పేరు ప్రకటించాలని అఖిల పక్షంలో అధ్వర్యంలో బుధవారం రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసి ఎస్సి ఎస్టి మైనార్టి వర్గాల నాయకుల పోరాటయోదుల చరిత్రను కలగర్భంలో కలిపే కుట్ర జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల నియోజకర్గానికి అనగారిన వర్గాల నుండి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఎమ్మెల్యే నర్సయ్య స్వగ్రామం మల్కపేట గ్రామంలో నిర్మించిన రిజర్వాయిర్ పేరు ప్రకటించాలని అన్నారు. రాజకీయ పదవులు కాకుండా నాయకులు ప్రజా పోరాటాలను బట్టి గుర్తించి పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. పేరు ప్రకటించకపోతే పెద్ద ఎత్తున్న పోరాటాలకు ప్రభుత్వమే భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అంకని బాను, వెంకన్న , మునిందర్, స్వామి గౌడ్, గుంటి వేణు,మూషం రమేష్, విమల , అవునూరి ప్రభాకర్, రవి, లక్ష్మణ్, కంసాల మల్లేశం, నాగరాజు, అంగూరి నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# అక్టోబర్ 6 విద్యార్థి గర్జన సభను విజయవంతం చేయాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే విద్యార్థి గర్జన సభను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గర్జన సభ కరపత్రాలను రంజిత్ అవిష్కరించారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో విద్యార్థి గర్జన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

# ఈ నెల 15న మెడికల్ కాలేజి ప్రారంభం

**- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట అగయ్య**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల మెడికల్ కాలేజ్ 15న ప్రారంభించుకోవడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట అగయ్య అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య మాట్లాడుతూ ఈ నెల 15న సిఎం కేసిఆర్ చేతుల మీదుగా వర్చువల్ ద్వారా 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిడిసి చైర్మన్ గూడూరి ప్రవీణ్,గడ్డ నర్సయ్య,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, నాయకులు బొల్లి రాంమోహన్, మాన్య రవి,సుంకపాటి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

కమాన్‌పూర్-ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మోహన్ రెడ్డి తో పాటు కార్యాలయ సిబ్బంది జాయింట్ కలెక్టర్ కు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.అలాగే రెవెన్యూ అధికారులను సిబ్బందిని పరిచయం చేశారు.అనంతరం కార్యాలయం లోని గదులను,రికార్డుల నిర్వాహన తీరును పరిశీలించారు.అదేవిధంగా పెండింగ్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.విధి నిర్వాహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సముదాని,రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భవనంను ప్రారంభించిన ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన ఆరోగ్య పథకం ఆయుష్మాన్ భవనం ను బుధవారం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహా సభను విజయవంతం చేయాలి

**-ఎంపీపీ చంద్రయ్యగౌడ్**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఈ నెల 15న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ కోరారు. బుధవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రానికి సీఎం కేసీఆర్ మెడికల్ కాలేజీ మంజూరు చేయగా, దానిని ఈ నెల 15న ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాల వారి అభివృద్ధి జరిగిందన్నారు. అదేవిధంగా ఈ ప్రాంత విద్యార్థులకు మెడికల్ కాలేజీ ద్వారా విద్యను పొంది. ఇదే ప్రాంతాల్లో వైద్యులుగా తయారు అయ్యేందుకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞత సభ ద్వారా ధాన్యవాదాలు తెలిపేందుకు మహా సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, మేధావులు తరలిరావాలని ఎంపీపీ చంద్రయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్యయాదవ్, ఎంపీటీసీ చారి, సర్పంచ్‌లు మంతెన సంతోష్, గంగాధర్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, జీవన్‌గౌడ్, మల్లేశం, రమేష్,మహేష్, లక్ష్మణ్,అనిల్‌తో పాటు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

**-జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ**

కోనరావుపేట,ప్రభాతవార్త

గ్రామాలాభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినాయని అన్నారు. తండాల్లో ప్రజలు స్వయం పాలన చేసుకోవాలని, వాటిని సైతం గ్రామ పంచాయతీలుగా మార్చి ఘనత కేవలం సీఎం కేసీఆర్ అన్నారు. మండలంలో జడ్పీ నిధులు రూ.5 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. మండలంలో 22 నూతన గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఆపదలో అండుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్యయాదవ్, వైస్ ఎంపీపీ సుమలత, సర్పంచ్‌లు సురేష్‌యాదవ్,రేఖా, ఎంపీటీసీ చారి, నాయకులు రాఘవరెడ్డి, శ్రీనివాస్,జీవన్‌గౌడ్, వార్డు సభ్యులు ఉన్నారు.



# 11 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో చిరకాల సమస్యలుగా మిగిలిపోయిన, 5మండలాల పరిధిలో గత వారం రోజులుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతుండగా, బుధవారం నియోజకవర్గ కేంద్రమైన హుజురాబాద్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి, శంకుస్థాపనలు చేసారు. ప్రభుత్వ ఓల్డ్ బాలుర పాఠశాల మైదానంలో 10కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించతలపెట్టిన మిని స్టేడియానికి కౌశిక్‌రెడ్డి శంకుస్థాపన చేసారు. హుజురాబాద్ నుండి సైదాపూర్ వెళ్లే మార్గంలో వాటర్ ట్యాంకులకు హెచ్.డి.పి.ఎఫ్. పైప్‌లైన్ కోసం 50లక్షల రూపాయలతో నిర్మాణం తలపెట్టిన పనులకు భూమిపూజ చేసారు. ఇదే వార్డులో 22లక్షల రూపాయలతో నిర్మించే డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో జరిగిన వేలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతోనే జరిగాయన్నారు. నియోజకవర్గంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 108 గ్రామాల పరిధిలోని ప్రజలకు ఎప్పటికప్పుడు మౌళిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కౌశిక్‌రెడ్డి అన్నారు. హుజురాబాద్ పట్టణంలో చాలా కాలంగా ఈ ప్రాంత యువత, క్రీడాకారులు మిని ఆటల స్టేడియం కోసం ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసారని, దానిని పట్టించుకునేవారు కరువైపోవడంతో ఇంత కాలంగా అభివృద్ధికి నోచుకోలేదని కౌశిక్‌రెడ్డి అన్నారు. తాను ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్సీగా బాధ్యతలు తీసుకున్న నాడే హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని, ఇచ్చిన హామీల మేరకు ప్రతి పనిని నేరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం నుండి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న కేసిఆర్ ఆశయం మేరకు అభివృద్ధి పనులు ప్రజలందరి సహకారంతో పూర్తి చేస్తానన్నారు. రానున్న కాలంలో ఇచ్చిన ప్రతి హామీని మాట తప్పకుండా, మడమ తిప్పకుండా పనిచేసి, హుజురాబాద్ ప్రజల చేత శభాష్ బిడ్డ అనిపించుకుంటానని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ నేతలు, వందలాది మంది వాకర్స్ పాఠశాల క్రీడా మైదానానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్, వద్లూరి విజయ్ కుమార్, ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

# తపాల సేవలను క్షేత్రస్థాయిలో వినియోగించుకోవాలి

**- జిల్లా తపాలాధికారి శివాజి**



**చొప్పదండి ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో తపాల సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని లబ్ధిపొందాలని జిల్లా తపాలాధికారి శివాజి చొప్పదండి ఎంపిపి చిలుక రవీందర్ పురపాలక సంఘం చైర్‌పర్సన్‌గుర్రం నీరజ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో తపాల కార్యాలయంలో డాక్ కమ్యూనిటీడెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తపాల సేవలు మారుమూల ప్రాంత ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో డాక్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను గ్రామా గ్రామాన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో తపాల శాఖ అందిస్తున్న సేవలను వివరించారు. పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, జీవితబీమా, చిన్నమొత్తల పొదుపు లాంటి సౌకర్యాలు గ్రామీణ ప్రజలకు వరంగా మారాయనిఅన్నారు. 399 రూపాయల తక్కువ ప్రీమియంతో పది లక్షల ప్రమాదబీమా అందిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు లబ్ధిపొందే విధానాన్ని పథకాలను ఆర్థికాభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ రేవతి, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, మాదూరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు తాటికొండ శ్రీనివాస్, పలువురు తపాల సిబ్బంది పాల్గోన్నారు.

# మర్కటం.. సంకటం

**- కోతుల దాడిలో మూడెకరాల పత్తి పంట నష్టం - గ్రామాల్లో పెరిగిన కోతుల బెడద**

**- భయాందోళనలో ప్రజలు - సుద్దాలలో మహిళ పై దాడి**

**- అటవీశాఖ అధికారుల చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పల్లెల్లో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చింది. ప్రతి రోజు ఇండ్లలోకి చోరబడి నానా హంగామ సృష్టిస్తున్నారు. అడ్డు చెప్పిన వారి పై దాడులకు పాల్పడి, ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తున్నారు. నిత్యం కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నప్పటకి, అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. అదేవిధంగా ఇండ్లకు చొరబడడం, ఇంటి పై కప్పులు తొలగించడం, తినుబండరాలను ఎత్తుకెళ్లడంతో పాటు పంటలను సైతం నష్టం చేస్తున్నారు. అందులోభాగంగా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన రావులపల్లి రాజుకు చెందిన ఎకరం పత్తి పంట, పోగుల రాజిరెడ్డికి చెందిన రెండెకరాల పత్తి పంట పై కోతుల మంద దాడి చేసి, పత్తి కాయలను నేలపాలు చేశాయి. మరి కొద్ది రోజుల్లో పత్తి పంట చేతికందే సమయంలో కోతులు పంట దాడి చేసి పత్తి కాయలను నేల పాలు చేయడంతో ఆర్థికంగా తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన తమకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. అదేవిధంగా మండలంలోని కనగర్తి, మల్కపేట, ధర్మారం, నాగారం, పల్లిమక్త, సుద్దాల గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా



ఉంది. కొద్ది రోజుల క్రితం ఇతర ప్రాంతాల నుంచి వ్యాన్‌లో వందల సంఖ్యలో కోతులను తీసుకవచ్చి, సుద్దాల విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతంలో కోతులను విడిచి పెట్టి పోయారని ప్రత్యేక్ష సాక్షులు చెబుతున్నారు. మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ పై దాడి చేయగా, తీవ్రంగా గాయపడ్డినట్లు కుటుంసభ్యులు తెలిపారు. అదేవిధంగా ఇండ్ల పైకి ఎక్కి గూన పెంక్కులను తొలగించడంతో పాటు వస్తువులను ఎత్తుకెళ్లడం లాంటి చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బయట వస్తువులను చిందర వందర చేసి, గ్రామాల్లో కోతులు కిష్కిందకాండకు చేస్తున్నాయి. కోతుల బెడద నుంచి ప్రజలకు కాపాడాలని అటవీశాఖ అధికారులను గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మేకల హర్షవర్ధన్‌కు సిల్వర్ మెడల్



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల రమ్య శ్రీనివాస్ దంపతుల కుమారుడు మేకల హర్షవర్ధన్ జగిత్యాల జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో కోరుట్ల గురుకుల పాఠశాల నుండి పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి సిల్వర్‌మెడల్ కైవసం చేసుకున్నారు. హర్షవర్ధన్ కోరుట్ల సంక్షేమశాఖ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ మేరకు కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ మేకల హర్షవర్ధన్‌కు సిల్వర్ మెడల్ ప్రధానం చేసి ప్రశాంస పత్రం అందజేసి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై అసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈసందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అద్యాపక వర్గం హర్షవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# లంబాడిపల్లి గ్రామపంచాయితీకి స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 అవార్డు

**- జిల్లా స్థాయిలో 15 గ్రామపంచాయితీల ఎంపికలో భాగంగా పురస్కారం**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** గ్రామాలలో పల్లె ప్రగతి స్ఫూర్తితో పారిశుద్యం మెరుగు పరుచుకొని ఓడీఎవ్ ప్లస్ గ్రామంగా ప్రకటించుకొని గ్రామంలోని ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల వినియోగం, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరణ, తడి చెత్తతో ఎరువుల తయారీ, పొడిచెత్తతో ఆదాయాన్ని సమకూర్చుకోవడం, వాడిన నీటిని ఇంకుడు గుంతలకు, కిచెన్ గార్డెన్‌లకు మళ్లించి ఇంటి పరిసరాలలో మురికి నీరు నిల్వ లేకుండా చేయడంలో ముందున్న గ్రామాలను ఎంపిక చేసి ప్రభుత్వం స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 పేరిట అవార్డులను అందజేస్తుంది. ఇందులో భాగంగా చిగురుమామిడి



మండలంలోని లంబాడిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 అవార్డును మంగళవారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంత్రివర్యులు గంగుల కమలాకర్, కలెక్టర్ గార్ల చేతుల మీదుగా ఈ అవార్డును తీసుకున్నట్లు సర్పంచ్ నాగెల్లి వకుళ-లక్ష్మారెడ్డి తెలిపారు. లంబాడిపల్లి గ్రామానికి ఈ అవార్డు రావడం పట్ల కృషి చేసిన మండల ఉన్నత అధికారులు, ఉన్నత ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఉపసర్పంచ్, పాలక వర్గం, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. జిల్లాస్థాయిలో మొత్తంగా ఈ అవార్డులకు గాను 15గ్రామాలను ఎంపిక చేయగా అందులో లంబాడిపల్లి గ్రామం ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు అభినందనలు తెలుపుతున్నారు.

# ఆర్జీ3, ఏపీఏ ఏరియాలో పర్యటించిన మార్కెటింగ్,ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జిఎంలు

**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో మార్కెటింగ్ జిఎంగా పదవి బాద్యతలను స్వీకరించిన జి.దేవేందర్,ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జిఎం కే.సాయిబాబా లు బుధవారం ఆర్జీ3,ఏపీఏ ఏరియాలో పర్యటించారు.ఈ సందర్భంగా వారిని జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో జిఎం ఏపీఏ కె.వెంకటేశ్వర్లు తో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.అనంతరం జిఎం ఏపీఏ కె.వెంకటేశ్వర్లు తో పాటు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఏఎల్‌పి,ఓసి1,ఓసి2 ఉపరితల గనులలో నడుస్తున్న పనులు,నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తీసుకోవల్సిన చర్యలు,యంత్రాల వినియోగం,వాటి పనితీరు మొదలగు అంశాలపై చర్చించారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా జై గణేష్

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** గణపతి పూజ చాలా మహిమాన్వితమైనదని, సకల శుభాలను ప్రసాదించేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేద బ్రాహ్మణుల వేద మంత్రాల మధ్య పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ముందస్తు వినాయకచవితి ఉత్సవ్‌ను వాస్త్రోత్తంగా వేదమంత్రాలతో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగలలో వినాయకచవితికి ప్రత్యేకత ఉన్నదని, చవితి పండుగ ఎంతో ప్రాశ్యస్తమైనదని చెప్పారు. ప్రజలందరూ పర్యావరణ హితంగా మెదలాలని, పర్యావరణ పరిరక్షణే ప్రధాన విధిగా భావించి ముందుకు సాగాలని కోరారు. ప్రతి ఒక్కరు ఉత్సవాలలో మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజానికి చేయూత నివ్వటానికై, నిర్వాహకుల్లో ఉత్సాహం నింపటానికై పాఠశాలలో మట్టి గణపతి ఉత్సవాన్ని వేడుకగా ఆనందోత్సవాల విద్యార్థుల కేరింతల నడుమ నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని, ప్రకృతి మిత్రునిగా వ్యవహరించాలి చెప్పారు. వేడుకలల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షింపజేయని, స్వామివారికి ప్రీతి పాత్రమైన మహా అభిషేకం, సిద్ది బుద్ది కళ్యాణం, హోమం, మహా ప్రసాదం చేపట్టి పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. సదస్సులో భాగంగా విద్యార్థులచేత మట్టి గణపతికి జై మట్టి గణపతిని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం, మట్టి గణపతి మహా గణపతి అని నినాదాలు చేయించి స్ఫూర్తి నింపారు. వేడుకలను మరింత ఉత్సాహపరిచే విధంగా సుమారు 150 మంది విద్యార్థులు వివిధ దేవతామూర్తుల రూపాల్లో విచ్చేసి భక్తి వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కరాటే పోటీలో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. హైదరాబాద్‌లో సెప్టెంబర్ 9, 10వ తేదీలలో షోకాన్ కరాటే, కుంగ్ ఫూ అకాడమి వారు నిర్వహించి 33వ నేషనల్ లెవల్ ఛాంపియన్ పోటీల్లో బ్లూబెల్స్ పాఠశాలకు చెందిన ఎస్.విశ్వంత్(4వ తరగతి) స్పారింగ్‌లు మొదటి బహుమతి, కరాటేలో 4వ బహుమతి, పి.సాయి వినిల్(4వ తరగతి) కరాటేలో 2వ బహుమతి, స్పారింగ్‌లో 4 బహుమతి గెలుపొందారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహార్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇటువంటి పోటీల్లో గెలుపొంది మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను అభినందించారు.




## కాంగ్రెస్ డిక్లరేషన్లు ఓ మాయ

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా...? - తెలంగాణలోని అభివృద్ధి,సంక్షేమ పథకాలు
- దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఉన్నాయా...? - రాహుల్‌గాంధీ అవుట్ డేటెడ్ నాయకుడు
- అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌ను దేశమంతా తిరస్కరించింది.
- కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మవద్దు - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో ప్రకటించిన డిక్లరేషన్ హామీలు వారి పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా,దేశంలోని ముఖ్యమైన అంశాలపై ఏ వైఖరి లేని ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని,కీలకమైన అంశాలపై మౌనం వహించడం తగదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.బుధవారం జగిత్యాలలోని నిజామాబాద్ రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్‌లో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాహుల్‌గాంధీ అప్‌డేట్స్ లేని అవుట్ డేటెడ్ నాయకుడని ధ్వజమెత్తారు.రాహుల్‌గాంధీకి ఆలోచన లేదని,సిఎం కెసిఆర్ వేగాన్ని రాహుల్‌గాంధీ అందుకోలేరని అన్నారు.కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీని రాహుల్‌గాంధీ ఆపలేకపోతున్నారు కాబట్టే జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశామన్నారు.ఇటీవల రాహుల్‌గాంధీ,మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చిపోదు పట్టాలు ఇస్తామంటున్నారని,మనం మొన్ననే అన్ని పోదు పట్టాలు ఇచ్చామని,వీరు అప్‌డేట్ కారా అని ప్రశ్నించారు.దళితులకు మార్కెట్ కమిటీ పదవుల్లో రిజర్వేషన్లు ఇస్తామని దళిత డిక్లరేషన్‌లో ఎక్కడైనా పెట్టారా అని నిలదీశారు.మనం దళిత బంధు కింద రూ.10 లక్షలు ఇస్తుంటే వారు రూ.12 లక్షలు ఇస్తామని అంటున్నారని కాపీ కొట్టడానికి కూడా తెలివి ఉండాలని మండిపడ్డారు.డిక్లరేషన్ల పేరిట తెలంగాణలో ఇచ్చిన హామీలను ఇతర రాష్ట్రాల్లో కూడా ఇచ్చారా అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాత రాష్ట్రానికి రావాలని సూచించారు.కాంగ్రెస్‌కు ప్రజలు పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అవినీతిలో కూరుకుపోయినందుకు దేశవ్యాప్తంగా ఆ పార్టీ తిరస్కరణకు గురయ్యిందని స్పష్టం చేశారు.దేశంలో తిరస్కరించిన పార్టీని మనం నమ్ముదామా అని ప్రశ్నించారు. ఉద్యోగాల కల్పనలో, తలసరి ఆదాయంలో,మత సామరస్యంలో,పంటలు పండించడంలో, మహిళా అభ్యున్నతిలో,పెట్టుబడులను ఆకర్షించడంలో, రైతులు, దళితులు, మైనార్టీ, ఎస్టీ, బిసి సంక్షేమంలో రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉందని వివరించారు. దేశంలో ఎప్పుడూ కూడా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు విజయవంతం కాలేదని,కానీ అది కెసిఆర్‌తోనే సాధ్యమైందని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ చరిత్ర సృష్టించిందని చెప్పారు. వికలాంగులకు తెలంగాణలో నెలకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తుంటే కర్నాటకలో రూ.400, గుజరాత్‌లో రూ.1250,రాజస్థాన్‌లో రూ.750, చత్తీస్‌ఘడ్‌లో రూ.500, ఉత్తరప్రదేశ్‌లో రూ.1000,మహారాష్ట్రలో రూ.300, మధ్యప్రదేశ్‌లో రూ.300, ఒరిస్సాలో రూ.200 మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో ఇస్తున్న దానికి రాష్ట్రం కూడా దరిదాపుల్లో లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని కోరారు.జీవన్‌రెడ్డి వంటి స్థానిక నాయకులు సొంత కుటుంబానికి పదవులు ఇచ్చుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను గత ఎన్నికల్లో కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలోకి ఎల్ రమణ రావడంతో వెయ్యి ఏనుగు బలం వచ్చిందని చెప్పారు.జీవన్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నాయని, కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలు నమ్మవద్దని, మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల పట్టణంలో ప్రతి ఒక్క కుల సంఘానికి స్థలం ప్రభుత్వ తరుపున ఇస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా తెలంగాణ ఎలాంటి అభివృద్దికి నోచుకోలేదని 9 సంవత్సరాలలో రోడ్లు చెరువులు రిజర్వాయర్‌తో పాటు ఆసుపత్రులు పాఠశాలలు,దేవాలయాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు. దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు.ఎమ్మెల్సీ కవిత ప్రొద్బలంతోనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్, ఎమ్మెల్సీ ఎల్.రమణ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,రాజేశంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ నాటినుండి సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేక రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావులు మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ప్రతి ఇంటికి ఏదో రకంగా సంక్షేమ పథక రూపంలో డబ్బులు అందజేయడం జరుగుతుందన్నారు.కళ్యాణలక్ష్మి షాది ముబారక్‌తోపాటు మహిళల అభివృద్ధి లక్ష్యంగా మహిళా సంఘాలకు ఆర్థిక రుణాలు అందజేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మున్సిపల్ చైర్మన్లు జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రిసెప్షన్ అధికారులు ఫిర్యాదుదారులకు సంతృప్తికర సేవలందించాలి

- అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా రిసెప్షన్ అధికారులు సేవలందించాలని కరీంనగర్ డిసిపి(పరిపాలన) సి.రాజు అన్నారు. ఫిర్యాదుదారులకు కనీస మర్యాదనిచ్చి వారికి కేటాయించిన సీట్లలో కూర్చోబెట్టి సమస్యలను ఓపికగా ఆలకించి, సత్వరం పరిష్కారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధి పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ కేంద్రాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమం బుధవారం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు మాట్లాడుతూ.. రిసెప్షన్ కేంద్రాల్లో పనిచేస్తున్న అధికారులు అన్ని వర్గాలకు చెందిన ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ వేగవంతంగా వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు వచ్చే ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత సిసిటిఎన్ఎస్ పోలీస్ శాఖ అప్లికేషన్ నందు అప్లోడ్ చేయాలని, సమస్య యొక్క పరిష్కారం అనంతరం కేటాయించబడిన సమయంలో క్లోజ్ చేయాలని సూచించారు. టెక్నాలజీ వినియోగాన్ని పెంపొందించుకునేందుకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు. సమర్థవంతమైన సేవల ద్వారానే గుర్తింపు లభిస్తుందని, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించేందుకు క్రమశిక్షణతో మెదలాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కాశయ్య, పలువురు సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## టాస్క్ ఆధ్వర్యంలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో మెడికల్ కోడింగ్ శిక్షణ

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా మెడికల్ కోడింగ్ మీద శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా తరువాత వచ్చిన ఆరోగ్య సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య సంరక్షణ రంగాన్ని బలోపేతం చేయడానికి,, లాభదాయకమైన కెరీర్ ఆప్షన్‌లలో మెడికల్ కోడింగ్ ప్రాధాన్యతని వివరించారు. టాస్క్ రీజనల్ మేనేజర్ జి.గంగాప్రసాద్ మాట్లాడుతూ.. మెడికల్ కోడింగ్‌లో ఉపాధి అవకాశాలను వివరించారు. హైదరాబాద్‌కి చెందిన మెడిసిన్ హెల్త్‌కేర్ ఇనిస్టూట్యూట్‌కి చెందిన మేనేజర్ మణికంఠ సాయిరామ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో వి.రవీందర్‌రెడ్డి, టాస్క్ రీజనల్ మేనేజర్ గంగాప్రసాద్, శిక్షణా నిర్వహకులు మణికంఠ సాయిరాం, ఆనంద్‌లతో పాటు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, టిపిఓ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు.



# సల్లంగా సూడు పోచమ్మతల్లి... బోనమెత్తిన పల్లె తల్లులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

శ్రావణమాసం ఆరంభం నుండే గ్రామీణ ప్రాంతాలలో పల్లె జనం పోచమ్మ తల్లి, మైసమ్మతల్లి, పోలేరమ్మ తల్లి, మారమ్మతల్లి, పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి అనేక గ్రామ దేవతల పేర్లతో గ్రామాగ్రామాన భక్తి శ్రద్దలతో మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో గ్రామ దేవతలకు ఉపవాసాలు ఉండి, బోనం సమర్పిస్తారు. కురిసిన వర్షాల వల్ల పాడి పంటలు సంపూర్ణంగా పండి, పిల్లజల్లలు సల్లంగా, ఏ మాయరోగాల బారిన పడకుండా తమ కుటుంబాలను కాపాడు తల్లి అంటూ అమ్మవార్లకు మొక్కులు మొక్కుతారు. బుధవారం నాడు హుజురాబాద్ నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో గ్రామాగ్రామాన శ్రావణమాస చివరి బుధవారం కావడంతో మహిళలు భక్తి శ్రద్దలతో బోనాలను సర్వంగా సుందరంగా అలంకరించి, దీపాలు వెలిగించి, డప్పు చప్పుళ్లతో కోళ్లు, గొర్లు, మేకలతో ఊరి పొలిమేర్లలో ఉన్న అమ్మవార్ల ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. గత నెల రోజులుగా శ్రావణమాసం ఆర ంభమైన నాటి నుండి గ్రామాలలో ప్రతి బుధవారం, ఆదివారం నాడు పోచమ్మతల్లికి బోనాలు సమర్పిస్తునే వచ్చారు. ఇన్ని రోజులుగా బోనం చేయనివారు. శ్రావణమాస చివరి రోజు కావడంతో ఒక్కసారిగా పల్లె తల్లులు బోనమెత్తారు. గ్రామ దేవతలకు ఆచార పరంగా



మొక్కులు చెల్లిస్తేనే గ్రామాలలో పాడి పంటలతో, కుటుంబాలు సల్లంగా ఉంటారన్న ప్రగాఢ విశ్వాసం ప్రజల్లో ఉంది. జమ్మికుంట మండలం రామన్నపల్లి గ్రామంలో జరిగిన పోచమ్మతల్లి బోనాలకు విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు బోనాల జాతరకు హజరైయ్యారు.

# ఉద్యోగులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం.. బిఆర్ఎస్ ప్రభుత్వం

**-33మందికి నియామక పత్రాల పంపిణీ..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖలో జూనియర్ పంచాయితీ కార్య దర్శులుగా ఏళ్ల తరబడి పనిచేస్తున్నారు. గత కొంత కాలంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి మానవీయ కోణంలో వారికి కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతున్న స్థితిగతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో సఫలికృతులయ్యారు.

తెలంగాణ ప్రభుత్వం త్రిసభ్య కమిటీ నియమించి జూనియర్ పంచాయితీ కార్య దర్శుల న్యాయమైన కోరికలను నేరవేర్చేందుకు ప్రభుత్వ పరంగా ఆర్థిక శాఖ నుండి అనుమతులను పొంది రా ష్ట్ర వ్యాప్తంగా వంద లాది మంది జూనియర్ పంచాయితీ కార్యద ర్శులను గ్రేడ్-4 పంచాయితీ కార్యదర్శులుగా నియమిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న 33మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా విప్ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఫ్రెండ్లీ ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని, ఉద్యోగుల మూలంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవు తున్నాయని, వారి వల్లనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తున్నదని కౌశిక్‌రెడ్డి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డి, జెడ్పిటిసి బక్కారెడ్డి, తహసిల్దార్, బిఆర్ఎస్ నేతలు ముసిపట్ల తిరుపతి రెడ్డిలతో పలువురు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## అవయవాల ధానంతో అమ్మా.. నీజీవితం ధన్యం..

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



మరణించిన తరువాత కూడా జీవించే అదృష్టం చాలా తక్కువ మందికే దక్కుతుంది. అలాంటి సంఘటన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్లితే సీతంపేట గ్రామానికి చెందిన బుద్ది ఓదెమ్మ ఈనెల 8న శుక్రవారం ఉదయం తన ఇంటి ఆవరణలో హైబీపీతో కళ్ల తిరిగి పడిపోగా, ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు. కాని ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమెను హైదరా బాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు చేసిన అనంతరం ఆమెకు హైబీపీ వలన చిన్న మెదడులోని నరం తెగి పోయిందని, మెదడు తప్ప మిగతా అవయవాల ఫంక్షనింగ్ సరిగానే ఉందని, చిన్న మెదడులోని నరం తెగి పోవడం వలన బ్లెడ్‌స్లాట్ అయినందున ఆమె బ్రతకడం కష్టం అని, ప్రస్తుతం ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతుందని, వెంటిలేటర్ తీసివేస్తే ఆమె చనిపోతుందని డాక్టర్లు చెప్పడంతో ఇక చేసేదేమి లేక ఆమె ఎలాగూ తమకు దక్కదని తెలుసుకున్న కుటుంబసభ్యులు కనీసం అవయవదానం చేసి నలుగురికి జీవితం ఇవ్వాలని నిర్ణయించుకొని అవయవదానానికి అంగీకరించి గొప్ప మనసుచాటుకున్నారు. కుటుంబ సభ్యుల అంగీకారం అనంతరం ఆమెకు ఈనెల 12వ తేది మంగళవారం ఆపరేషన్ చేసారు. ఆపరేషన్ అనంతరం ఆమె మృతదేహానికి ఆసుపత్రి సిబ్బంది ఘననివాళి అందించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇలా ఆమె తన అవయవాలతో మరో నలు గురికి జీవితం ఇచ్చి తన జన్మను ధన్యం చేసుకొందని గ్రామస్థులు అన్నారు.

## మడిపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని ఎస్సి కులస్థుల అందరూ ఏకమై బుధవారం గ్రామంలోని పోచమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు సమర్పించారు. ఎస్సి కులస్థులు డప్పుచప్పుళ్ళతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు సుమారు 150 కుటుంబాలకు చెందిన మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు, కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

## ఉచితంగా పండ్ల మొక్కలు పంపిణీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని బాలవికాస స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులకు పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. సభ్యులకు కొబ్బరి, మామిడి, నిమ్మ, బత్తాయి పండ్ల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ సులోచన, కో ఆర్డినేటర్లు సంధ్య, సరోజన, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల స్థలాలను కేటాయించిన సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండల కేంద్రంలో నాలుగు వరుసల రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించబడ్డ 48 మంది దుకాణాదారులకు మాన వత్వంతో ఆలోచించి బుధ వారం వీణవంక పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల ప్రభుత్వ భూమిలో గల స్థలాలను డ్రా పద్ధతినా గ్రామ సర్పంచ్ నీల కుమార్ కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి సహకారంతో నాలుగు రోడ్లు, మురికి కాలువ, కల్వర్టుల నిర్మాణం యుద్ద ప్రాతిపదికన కొనసాగుతున్నాయని అన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, వార్డు సభ్యులు నీల మొండయ్య, నేతలు నీల పున్నం చందర్, రెడ్డి రాజుల రవి, నీల శ్రీనివాస్ తో షాప్‌ల యాజమానులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

**- జడ్‌పిటిసి గట్ల మీనయ్య**

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రియ మిల్క్ పార్లర్ ను జడ్‌పిటిసి గట్ల మీనయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పించు కోవాలని కోరారు. ప్రియ పాలు, పాల పదార్థాల సెంటర్ నిర్వహాకులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు, యువత ఏర్పాటు చేసిన ప్రియ మిల్క్ పార్లర్ ను సద్వినియోగం చేసుకుని యువతకు భరోసా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ జలగం కిషన్ రావు, ప్రియ మిల్క్ రామ్‌మోహన్ రావు, జిఎం జనగామ రాజేంద్ర రావు, డిఎం డి. జాన్సన్, ఏఎస్ఎంజే బద్రీనాథ్ లు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న తాటిపల్లి సర్పంచ్

మల్యాల, ప్రభాత వార్త:

జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023 గాను మల్యాల మండలంలో ఉత్తమ గ్రామపంచాయతీగా తాటిపల్లి గ్రామం ఎంపికైంది. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ పంచాయతీ అవార్డును జిల్లాకు చెందిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, గ్రామ సర్పంచ్ బింగి జ్యోత్స్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మెట్‌పల్లి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా గ్రంధాల సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## స్కూల్ ఫెడరేషన్ క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

మల్యాల, ప్రభాత వార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలకు పాల్గొనేందుకు గాను తాటిపల్లి గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థి, విద్యార్థినీలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో వివిధ పోటీలలో పాల్గొనేందుకు గల విద్యార్థులను ఎంపిక చేసి అనంతరం ఆటల పోటీలను మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల సుదర్శన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, పిఈటిలు పాల్గొన్నారు.

# 19వ ఏరియా లెవెల్ రక్షణ సమీక్ష సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లోని సమావేశ మందిరంలో బుధవారం 19వ ఏరియా లెవెల్ రక్షణ సమీక్ష సమావేశం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ హైదరాబాద్ భూషణ్ ప్రసాద్ సింగ్ అధ్యక్షతన ఈ సమీక్ష కొనసాగింది. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికెకె శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ హైదరాబాద్ రీజియన్ 2 ఎన్.నాగేశ్వర రావు, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎలక్ట్రికల్ బెహార, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మెకానికల్ ఎం.అరుముగం, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ హైదరాబాద్ రీజియన్ 2 బానోత్ వెంకన్న, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎలక్ట్రికల్ రాజీవ్ ఓం ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మైన్స్ ఓహెచ్ జార్జ జాన్, సేఫ్టీ జనరల్ మెనేజర్ కార్పొరేట్ సుభానీ, ఏరియా జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ, సేఫ్టీ జిఎం ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జి.రవీందర్, బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు వి.కుమారస్వామి, హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షులు దావు రమేష్, సిఐటియు ఏరియా సెక్రటరీ యు.మొగిలి, ఐఎన్‌టియుసి కో ఆర్డినేటర్ వి.మార్కండేయ పాల్గొన్నారు. రివ్యూకు ముందు గని ప్రమాదాలలో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, రక్షణ ప్రతిజ్ఞతో సమావేశాన్ని ప్రారంభించారు. ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఏరియాకు సంబంధించి ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలను తెలిసి ఉండి, వారి వ్యక్తి గత ఆరోగ్య పరిరక్షణతో పని చేయాలని, ఆర్జీ 2 ఏరియాలో ప్రమాదాలను కూడా జీరో పర్సెంట్ సాధించడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ హైదరాబాద్ భూషణ్ ప్రసాద్ సింగ్ అన్నారు. ఈ విషయంపై రివ్యూ మీటింగ్‌కు హాజరైన యూనియన్ నాయకులు, అధికారులు ఏరియాలో తీసుకుంటున్న రక్షణ చర్యలపై తగిన సలహాలు, సూచనలు అందించారు. ఆర్జీ 2 ఏరియాలో ఉద్యోగులు అందరూ కలిసికట్టుగా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికెకె శ్రీనివాస్ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా రక్షణపై ఎల్లవేళలా ఉద్యోగులకు సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసిజర్స్‌ను ప్రతి గనిలో పని చేస్తున్న ఉద్యోగులకు నిరంతరాయంగా తెలియజేయడం జరుగుతుందని జిఎం అన్నారు. కార్యక్రమంలో వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి మధుసూన్, ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఎసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఇతర అధికారులున్నారు.

# దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అంతర్గాం సెంటర్‌లో ఏర్పాటు చేయగా, బుధవారం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చందర్ హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగం అందించి ప్రతీ ఒక్కరికి హక్కులను కల్పించిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల ఎంపిపి దుర్గం విజయ, జడ్పిటిసి ఆముల నారాయణ, వైస్ ఎంపిపి మట్ట లక్ష్మి దేవేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, సర్పంచ్‌లు వెంకటమ్మ, నూక రాజు, ధర్మాజీ క్రిష్ణ, దేవమ్మ, రాములు, తుంగపిండి సతీష్, బాదరవేని స్వామి, దళిత సంఘాల నాయకులు బాబన్న, బొంకూరి మధు, మైస రాజేష్, ఇండిబిల్లి రవీందర్, కాంపల్లి సతీష్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, తిరుపతి నాయక్, బొడ్డుపల్లి శ్రీనివాస్, గీట్ల శంకర్ రెడ్డి, ఎలుక కొంరయ్య తదితరులున్నారు.



# అభివృద్ధి చెందాలని రాష్ట్రాన్ని ప్రకటిస్తే రాంబదుల పాలు

**- ఎఐసిసి సీనియర్ నేత, పెద్దపల్లి పార్లమెంటరీ ఇన్‌ఛార్జి మనోహర్ జోషి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వెనుకబడ్డ తెలంగాణ అభివృద్ధి చెందాలని ఒక మంచి ఆలోచనతో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ప్రకటిస్తే... ఇవాలా రాష్ట్రం రాబంధుల పాలయ్యిందని ఎఐసిసి సీనియర్ నేత, పెద్దపల్లి పార్లమెంటరీ ఇన్‌ఛార్జి మనోహర్ జోషి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రస్తుత రాబంధుల చేతుల్లో తెలంగాణ ప్రజానీకం మోసపోతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతూ హక్కులను కాలరాస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని అన్నారు. తెలంగాణప్రజల బతుకులు మార్చాలంటే సామాన్య ప్రజానీకానికి అభివృద్ధి ఫలాలు అందాలంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అదేవిధంగా దేశ రాజకీయ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 17వ తేదీన జరుగబోయే విజయ భేరి సభలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలకు కట్టుబడి ఉంటుందని హామీలను అమలు చేస్తామని గ్యారెంటీ ప్రొఫార్మా సోనియా గాంధీ, ఎఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో డిక్లరేషన్ చేస్తామని తెలిపారు. ఈ నెల 16, 17 తేదీల్లో ఆలిండియా లెవల్‌లో జరుగబోయే సిడబ్ల్యూసి సమావేశాలు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌లో జరగడం చాలా సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ 17న మహేశ్వరంలో జరుగబోయే విజయభేరి సభకు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథులుగా రాబోతున్నారని, బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతోపాటు ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయానంద్, పెండ్యాల మహేష్, గట్ల రమేష్, యుగంధర్, కవటం సతీష్ తదితరులున్నారు.

# గణేష్ మండప నిర్వహాకులతో సమావేశం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల పరిధిలో గణేష్ మండప నిర్వహాకులతో బుధవారం పోలీస్ స్టేషన్‌లో పోలీసులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రానున్న గణేష్ నవరాత్రుత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల గణేష్ మండపాల నిర్వహకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రజలకు సౌకర్యవంతంగా నిర్వహించాలని, విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా ఉండాలని, నిర్వహకులు డిజే సౌండ్స్ పెట్టరాదని, మద్యం సేవించి మండపాల వద్దకు వెళ్లోద్దని, చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని, తగు సూచనలు చేశారు. ఈ సూచనలు పాటించని గణేష్ మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## వృత్తి విద్య కోర్సులకు వ్రాత పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన వృత్తి విద్య కోర్సులైన టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు బుధవారం రోజున వ్రాత పరీక్షలు నిర్వహించారు. అఫిషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ఈ పరీక్షలలో టైలరింగ్ 74 మంది, ఫ్యాషన్ డిజైనింగ్‌లో 35 మంది, బ్యూటీషియన్‌లో 53 మంది, మగ్గం వర్క్సలో 18 మంది మొత్తం 180 మంది మహిళలు పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమంలో డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, కో ఆర్డినేటింగ్ ఆఫీసర్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి కో ఆర్డినేటర్ శివ కుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ్ డిఇఓ బి.నరేష్, సేవా సమితి కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ సేవలు ప్రారంభం

**- హాజరైన ఎంపిపి బాలాజీ రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్ భవన వైద్య సేవలు బుధవారం ప్రారంభం అయ్యాయి. వైద్య సేవలు ఆయుష్మాన్ భవతో ఇప్పటి వరకు ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలతోపాటు మరిన్ని సేవలు వేగం కానున్నాయని ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు అన్నారు. ముఖ్య అతిథిగా ఎంపిపి బాలాజీ రావు హాజరై మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ కార్డుల పంపిణీ కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలను పొందవచ్చని సూచించారు. ఆయుష్మాన్ భవను ప్రజలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రమాదేవితోపాటు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి తరలి రావాలి

వేములవాడ, ప్రభాతవార్త.

15వ తేదీన సిరిసిల్లలో ప్రారంభించే మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి బిఆర్‌ఎస్ శ్రేణులు తరలి రావాలని పట్టణ అధ్యక్షులు రాజు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు నివాసంలో బుధవారం ఆయన పట్టణ బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రమేష్ బాబు ఆదేశాల ప్రకారం బిఆర్‌ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ మాజీ డైరెక్టర్ జడల శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కౌన్సెలర్ ఇప్పపూల అజయ్, నాయకులు కందుల క్రాంతి, ఆటో యూనియన్ అధ్యక్షుడు దేవరాజు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గణపతి నవరాత్రులు జరుపుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:



గణపతి నవరాత్రుల వేడుకలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండప నిర్వహాకులకు చొప్పదండి సిఐ గోపతి రవీందర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండల రాజకీయ ప్రజా ప్రతినిధులు గణేష్ మండప నిర్వాహకులు యువజన సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ గోపతి రవీందర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఆయా పార్టీల నాయకులు సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి విద్వేషపూరిత ప్రసంగాలు చేసుకోవద్దని పార్టీల నాయకులను కోరారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో డిజేలకు అనుమతి లేదని గణపతి విగ్రహ ఏర్పాటుకు ప్రతి గణేష్ మండప నిర్వాహకుడు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతి పత్రాన్ని తీసుకుని నవరాత్రులు జరుపుకోవాలని కోరారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి విద్వేష పూరిత ప్రసంగాలు చేసిన తప్పుడు సందేశాలు వాట్సాప్ లో పోస్టు చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తోట తిరుపతి, ఏఎస్ఐలు అనంతరెడ్డి గౌస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జికి ఘన స్వాగతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మోహన్ జోషి పెద్దపల్లి పర్యటనలో భాగంగా సుల్తానాబాద్ మీదుగా వెళ్తుండగా పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి అసెంబ్లీ కో ఆర్డినేటర్ రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన్నాయక దామోదర్ రావు, సుల్తానాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ, పన్నాల రాములు, ఆమెరుశెట్టి, రాజలింగం, దున్నపోతుల రాజయ్య, ఎండి.మోబ్బిన్, ముస్త్యం రవీందర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## సింగరేణి కార్మికుల వెన్నంటే టిబిజికెఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల వెన్నంటే టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ఉంటుందని యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు అన్నారు. సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ ముదిగిరి మల్లేష్ ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్‌మెంట్‌లోని కార్మికులు కమలాకర్, కొప్పుల రాజు, పోగుల స్వప్న తదితరులు టిబిజికెఎస్‌లో చేరారు. గోదావరిఖని ప్రధానచౌరస్తాలోని యూనియన్ కార్యాలయంలో ఆర్జీ 1 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు యూనియన్ కండువాల కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, నూతన హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కేవలం టిబిజికెఎస్‌తోనే సాధ్యమని, దీన్ని గమనించే అనేక మంది టిబిజికెఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కనకం శ్యాంసన్, వెంకటేష్, వడ్డెపల్లి శంకర్, దాసరిశ్రీనివాస్, తోట చంద్రయ్య, సుంకరి నారాయణ, దాసరి నర్సయ్య, దొరగాండ్ల మల్లయ్య, నేరెళ్ల సదయ్య, గుండు శ్రావణ్, చెలకలపల్లి శ్రీనివాస్, నాయిని శంకర్ తదితరులున్నారు. ఎర్రం అంకిరెడ్డి, ఉండబోయిన ఓదెలు, నరెడ్డి స్వరాజ్యం, కోసి నర్మద, మాటేటి లక్ష్మి తదితరులున్నారు.

## అవినీతికి పాల్పడే నాయకులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

**- ఆడబిడ్డగా రామగుండం నుంచి ఒకసారి అవకాశమివ్వండి**

**- కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అవినీతికి పాల్పడే నాయకులకు రామగుండం ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కందుల సంధ్యారాణి అన్నారు. గౌతమీనగర్‌లోని ఓ ప్రైవేట్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల, అనుచరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రామగుండం నియోజక వర్గ ఆడ బిడ్డగా ఈ సారి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన నాయకుడి అనుచరులు ప్రజల మీదనే దాడులకు దిగుతున్నారని, ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని, ఇది హేయమైన చర్యని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురయ్యిన రామగుండం ఆడబిడ్డగా ప్రజాక్షేత్రంలో ఉంటానని అన్నారు. తనకు ఒక్కసారి రామగుండం ప్రజలు అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని అన్నారు. ఈ సమావేశంలో 50 డివిజన్ల కర్యాకర్తలు, అంతర్గాం, పాలకుర్తి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత చేతిలో ఉన్న అత్యంత పదునైన ఆయుధం ఓటు

**-మెట్‌పల్లి ఆర్డీఒ దులం మధు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం లాంటిదని దేశాభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసే వారిని ఎన్నుకోవడానికి ఓటు ఒక చక్కటి మార్గంగా పనిచేస్తుందని మెట్‌పల్లి ఆర్డీఒ దులం మధు తెలిపారు. మల్లాపూర్ మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కరపత్రాన్ని మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఒ మధు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఒ మధు మాట్లాడుతూ 18సం.లు నిండిన యువతి , యువకులు ఆక్టోబర్ 1 నాటికి 18సం.ల నిండబోతున్న వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇది మంచి సువర్ణవకాశమన్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క యువతి యువకుడు వినియోగించుకోవాలన్నారు. యువత తన ఓటు లెక్కలోకి రాదని కాకుండా ప్రజాస్వామ్యాన్ని ముందుకు నడిపించేందుకు తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. ఒక్కరోజు ఓటు వేయకపోతే 5సం.లు బాధపడాల్సి వస్తుందన్నారు. దేశంలో వచ్చే ప్రతి మార్పు యువత భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమే అన్న అవగాహన ప్రతి ఒకరిలో రావాలన్నారు. మంచి నాయకుడితోనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, సభ్యులు రుద్ర రాంప్రసాద్, ముత్యాల రమేష్, మోర సతీష్, పుప్పాల మహేష్, రామకిషన్, సురేష్, ఎల్లాల తుక్కారెడ్డి పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## పోస్టాఫీస్‌లో రైల్వే టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని పోస్టాఫీస్‌లో రైల్వే టికెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కరీంనగర్ పోస్టల్ సూపరిండెంట్‌కు నవతరం యూత్ వేల్ఫేర్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ పోస్టల్ డివిజన్ పరిధిలోని చొప్పదండి పోస్టాఫీస్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాలలో అగ్రగామిగా ఉందని అన్నారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజలు పోస్టాఫీస్ పథకాలను అగ్రస్థానంలో వినియోగించుకుంటున్నారని అన్నారు. నియోజక వర్గ ప్రజలు రైల్వే ప్రయాణం కొరకు టికెట్ల కోసం ఆన్‌లైన్ సెంటర్లలో పడిగాపులు పడవల్సి వస్తుందని అన్నారు. పోస్టాఫీస్ అధికారులు తక్షణమే స్పందించి చొప్పదండి పోస్టాఫీస్‌లో రైల్వే టికెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బత్తిని ప్రశాంత్ ,గుండెటి శివ, తాడూరి రామకృష్ణ, చల్లా అనూష్, గంగు సంపత్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో అనారోగ్య సమస్యలు దూరం

**- ఎసిడిపిఒ సౌందర్య**

చొప్పదండి ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలు పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకుంటే అనారోగ్య సమస్యలకు దూరంగా ఉంటారని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎసిపిడిఒ సౌందర్య సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని దేశాయిపేట గ్రామంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో నిర్వహించిన పోషణమాసం కార్యక్రమంలో వారు పాల్గొని పోషకాహార ప్రాముఖ్యత వివరిస్తూ పుట్టిన పిల్లలకు అరునెలల పాటు తల్లిపాలు ఇవ్వడం కాకుండా రెండు సంవత్సరాల పాటు బిడ్డకు తల్లి పాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంట రవి, ఉపసర్పంచ్ సింగిరెడ్డి వెంకట్‌రాంరెడ్డి, నాయకులు చంటిబాబు, దుబ్బాక మల్లేశం, గంగస్వామి, తిరుపతిరెడ్డి, సతీష్, సుద్దాల శ్రీనివాస్, అంగన్‌వాడి ఉపాధ్యాయిని క్రిష్ణవేణి, ఆయా, పలువురు గర్బిణీలు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. అనంతరం గర్బిణీ స్త్రీలకు శ్రీమంతాలను నిర్వహించారు.

## ఓసిపి 1ను సందర్శించిన జిఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1ను జిఎం ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సాయి బాబు బుధవారం సందర్శించారు. ఓసిపి 1 పివో రాధాక్రిష్ణ ఆయనను సాదారంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు. తరువాత ఓసిపి 1 వ్యూపాయింట్ నుంచి ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్‌మైన్స్, ఓసిపి 1 ఎక్స్‌ప్యాన్షన కోసం ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియాను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఆర్జీ 1 ఓసిపి 1 ప్రొడక్షన్ స్థితిగతులను పరిశీలించి, తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో జిఎం ప్రాజెక్ట్ ప్లానింగ్ సాయిబాబుతోపాటు డిజిఎంలు ఎస్‌క.మదార్, వెంకటేశ్వర్ రావు, మురళీధర్ రాజు, పీఈ శ్రీనివాస్, ఎస్ఓఎం ఉదయ్ హరిజన్, ఏరియా సర్వే ఆఫీసర్ జైనుల్లా బద్దిన్, సర్వే ఆఫీసర్ యానాది శెట్టి తదితరులున్నారు.

# కార్పొరేట్ బ్యాంక్‌ల తరహాలో సహకార బ్యాంక్ సేవలు

**– ముత్తారం కెడిసిసి బ్యాంక్, సిఎస్‌సి ప్రారంభోత్సవంలో ఎస్ఎఫ్ఎస్‌సిఓబి అండ్ టిఎస్‌సిఎబి చైర్మన్ కొండూరి**

ముత్తారం, ప్రభాతవార్త.

కార్పొరేట్ బ్యాంక్‌ల తరహాలో సహకార బ్యాంక్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందని ఎన్ఎఫ్ఎన్‌సిఓబి అండ్ టిఎస్‌సిఎబి చైర్మన్ కొండూరి రవీందర్ అన్నారు. బుధవారం ముత్తారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెడిసిసి బ్యాంక్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథులుగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డితో కలిసి పాల్గొని సిఎస్‌సి సెంటర్, లాకర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కెడిసిసి బ్యాంక్ ద్వారా 30 రకాల సేవలను కస్టమర్లకు అందించనున్నట్లు తెలిపారు. ముత్తారం సహకార సంఘంలో 3200 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ముత్తారం సహకార సంఘంలో ఇప్పటి వరకు 26కోట్ల రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా 2015 నుంచి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 72 కెడిసిసి బ్యాంక్ శాఖలు పని చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అంతేగాకుండా 550 మంది విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కెడిసిసి బ్యాంక్‌లో 47శాతం మంది మహిళలకు ఉద్యోగ అవకాశం దక్కిందని తెలిపారు. ముత్తారం మండల ప్రజలు మంథనిలోని కెడిసిసి బ్యాంక్‌కు వెళ్లకుండా ముత్తారంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. త్వరలోనే ముత్తారం మండల కేంద్రంలో శాశ్వత కెడిసిసి బ్యాంక్ భవనం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, వైస్ఎంపిపి సుదాటి రవీందర్ రావు, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, మంథని పిఎసిఎస్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, నాబార్డ్ డిడిఎం ఎస్.జయప్రకాష్, మంథని కెడిసిసి బ్యాంక్ మెనేజర్ దుమ్మని లక్ష్మణ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో కమిటీ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు బంధు కన్వీనర్లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొట్టమొదటి సారిగా వచ్చిన కొండూరి రవీందర్ రావును శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

వేములవాడ వార్త

# ఈ నెల 15న ముత్తారంలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 15న ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేయనున్నట్లు టిఎస్ఎన్‌పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి.వేణుగోపాల చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చటం, వోల్టేజీ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకాని కన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు తదితర సమస్యలపై విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులను అందించవచ్చని, ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన

# బిఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి... సంక్షేమ పథకాలు

**- సహకార బ్యాంక్‌తో రైతులకు అనేక సేవలు - కెడిసిసి బ్యాంక్ ప్రారంభోత్సవంలో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

ముత్తారం, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలంలో సహకార బ్యాంక్ నూతన శాఖను ఎన్ఎఫ్ ఎస్‌సిఓబి అండ్ టిఎస్‌సిఎబి చైర్మన్ కొండూరి రవీందర్‌తో కలిసి జడ్పిచైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సహకార బ్యాంక్‌లతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. రైతులు పంట, గృహ, వ్యవసాయ తదితర రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు ముత్తారం మండల కేంద్రంలో బ్రాంచ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల కాలంలో ఆది వారం పేటకు చెందిన కొంత మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆ పార్టీ నాయకులు



మాట్లాడిన తీరు విడ్డూరంగా ఉందని, 40 ఏళ్ల పరిపాలన చేసిన వారికి చెప్పుకునేందుకు ఏ అభివృద్ధి పని లేక ఎస్సీ కాలనీకి సిసి రోడ్డు మేమే వేయించామని గొప్పలు చెప్పు కుంటున్నారని ఆయన విమర్శించారు. 40 ఏళ్ల పాలించి ఒక సిసి రోడ్డు వేయించడమేనా అభి వృద్ధి అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, వైస్ఎంపిపి సుదాటి రవీందర్ రావు, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, మంథని పిఎసిఎస్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, నాబార్డ్ డిడిఎం ఎస్.జయప్రకాష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో కమిటీ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు బంధు కన్వీనర్లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దు...

**– పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో లబ్ది పొందాలని చూస్తే ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని 6వ వార్డులో గడప గడపకు బుధవారం ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. వీటిని దేశమే ఆదర్శంగా తీసుకుంటుందని తెలిపారు. మరోసారి బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. పెద్దపల్లి అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్న తనకు మరో అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్ది గీతాంజలి వెంకటేష్, పెంచాల రమాదేవి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో పలువురు బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పిఎసిఎస్ చైర్మన్‌చల్లా నారాయణ రెడ్డి బుధవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కలికోట శ్రీనివాస్ తల్లి లక్ష్మి సంవత్సరీక కార్యక్రమానికి హాజరై, ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కొత్తపల్లి రజిత ఇటీవల మరణించగా, ఆమె కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు.

### ఆలయ అభివృద్ధికి విరాళం

ముత్తారం మండలం పారుపల్లి, కేశనపల్లి గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ ఆది మల్లికార్జున స్వామి పట్నాల, బోనాలు పండుగ సందర్భంగా బుధవారం చల్లా నారాయణ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధికి రూ.15వేల రూపాయలవిరాళం అందించారు. కార్యక్రమంలో ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాత తిరుపతి, రవి కుమార్, ఓదెలు, శ్రీను, కుమార్ తదితరులున్నారు.

# డిజే ఓనర్ల బైండోవర్

**– వినాయక చవితికి అనుమతులు లేకుండా డీజేలు పెడితే చట్ట పరమైన చర్యలు తప్పవు**

**– రూరల్ ఎస్ఐ మారుతి**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండల పరిధిలో గల 7 మంది డిజె ఓనర్‌లను బుధవారం బైండోవర్ చేసి రూరల్ తహశీల్దార్ ముందు హాజరు పరిచామని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ డిజె ఓనర్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఎటువంటి అనుమతి లేకుండా డిజె వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి మొదలు కొని నిమజ్జనం వరకు డిజెలు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనుమతి లేకుండా నిర్వాహకుల మీద డిజెకు ఉపయోగించిన వాహనం మీద, డిజె యాజమానుల మీద చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని అన్నారు. నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని తెలిపారు.



# ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ఆయుష్మాన్ భవ కార్యక్రమం

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

కరీంనగర్ ప్రభాతవార్త:



సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించగా జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి వీక్షించారు. దృశ్య మాధ్యమం ద్వారా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2023 వరకు నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని హెల్త్ వెల్నెస్ సెంటర్స్, ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాలలో హెల్త్ మేళాలను నిర్వహించబడునని, ఈ హెల్త్ మేళా పేద, మధ్యవర్గ ప్రజలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగా స్వచ్ఛత అభియాన్ చేపట్టి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతపైన ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, దీని ద్వారా ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడానికి అవకాశం ఉంటుంది కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఆరోగ్య సేవలు పొందే విధంగా పాటుపడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని, ఇతర ప్రజాప్రతినిధులను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆరోగ్య శాఖ మాత్యులు మనసుకు మాండవియా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే.లలితాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్, ప్రోగ్రాం అధికారులు జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వందరోజులు సైనికుల్లా పనిచేద్దాం బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మట్టికరిపిద్దాం

## కాంగ్రెస్ పార్టీ విజభేరిని విజయవంతం చేయాలి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మాఫియా పాలనను అణిచివేయటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రానున్న వందరోజులు సైనికుల్లా పనిచేసి ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మట్టికరిపించాలని ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన విజయభేరి మంథని నియోజకవర్గం కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్‌తో కలిసి మాట్లాడారు. ఈనెల 17న ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే సిడబ్ల్యూసి విజయభేరి సమావేశాల్లో మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహూల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర జాతీయ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాని ్న అడ్రస్‌లేకుండా చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంపైన ఉన్న ప్రజావ్యతిరేకతను గుర్తించిన కాంగ్రెస్ అధినాయకత్వం వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కృషిచేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన నడుస్తుందని ఈ కుటుంబ పాలనను అంతం చేయటానికి కాంగ్రెస్ కార్యకర ్తలందరు సైనికుల్లా పనిచేయాలన్నారు. మంథని ఎమ్మెలే శ్రీధర్‌బాబు రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత ్మక పాత్ర పోషించే మ్యానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉండటం గొప్ప విషయమన్నారు. బిఆర్ఎష్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను కాంగ్రెస్ కార్యకర్తలు వందరోజుల పాటు క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యపరి ్చ 1825 రోజులు అధికారంలో ఉండి ప్రజలకున్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో జరిగే సిడబ్ల్యూసి సమావేశాలలో పాటు భారీ బహిరంగసభ మంథని ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు ఆద్వర్యంలో జరుగుతుండటం మంథని నియోజకవర్గం ప్రజలకు గర్వకారణమన్నారు. ఈ బారి బహిరంగ సభకు మంథని నియోజక వర్గ ం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, ముత్తారం అధ్యక్షుడు బాలాజీ, రామగిరి అధ్యక్షుడు తోట చంద్రయ్య, కమాన్‌పూర్ అధ్యక్షుడు వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు, తోకల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు రాంరాజశేఖర్, కడుదల వెంకన్న, గోటికార్ కిషన్, పేరవేన లింగయ్యయాదవ్, మంథని సత్యం, లైశెట్టి రాజు, పార్వతి కిరణ్ పటేల్, ఖాజా మోయినోద్దీన్, నాగుల రాజయ్య, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం

మంథని రూరల్ - ప్రభాతవార్త



గ్రామాల్లో నేరాల నియంత్రణ కోసం కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం కార్యక్రమాలను పోలీసులు నిర్వహిస్తారని దీనితోపాటు యువకులకు నిర్వహించే కౌన్సిలింగ్ ద్వార వారిలో మార్పు వస్తుందని గోదావరిఖని టూటౌన్ సిఐ అఫ్జలుద్దీన్ అన్నారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని రచ్చపల్లి గ్రామంలో పోలీసుల అధ్వర్యంలో కమ్యూనీటి కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు ఈసందర్భంగా అనుమానితుల ఇండ్లలో సోదాలు నిర్వహించారు. 26 ద్విచక్రవాహనాలకు సరైన పత్రాలు లేకపోవటంతో వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామంలో కొత్తవ ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో కొత్తవ్యక్తులు నేరస్తులు షెల్టర్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని కొత్త వ ్యక్తులు వచ్చి ఇల్లు అద్దెకు అడిగితే వారి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఆయన అన్నారు. వినాయ నవరాత్రి ఉత్స వాలను ప్రశాంత వాతావర్ణంలో జరుపుకోవాలన్నారు. గ్రామంలో ఏమైన సమస ్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేయాలనా ్నరు. యువత సైబర్ నేరస్థుల ఉచ్చులో పడకూడదన్నారు. మోసగాళ్ల వాట్సప్ మేనేజ్‌లకుఉ ఫోన్‌కాల్స్‌కు స ్పందించ వద్దన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు రోడ్డు భధ్రతా నియమాలను పాటించాలన్నారు.

# అంగన్‌వాడీల సమ్మెను మరింత ఉధృతం చేస్తాం

మంథని - ప్రభాతవార్త




న్యాయమైన డిమాండ్ల సాధనకోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సమ్యలను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో రానున్న రోజుల్లో అంగన్‌వాడీల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సిఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. బుధవారం మంథని పట్టణంలో అంగన్‌వాడీ ఉద్యోగుల కలసి అంబేడ్కర్ చౌరస్తాలో ధరా ్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న చట్టబద్ధమైన సమ్మె పట్ల అధికారుల బెదిరింపులు ఆపాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించి వారిని పర్మినెంట్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి పిఎఫ్ ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మెచేస్తుండగా వారిపైకి ప్రభుత్వం అదికారులను ఉసిగొలి ్ప సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి కుట్రలు చేస్తుందన్నారు. అంగన్‌వాడీలపైన బెదిరింపులను వెంటనే మానుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి, సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్‌తో పాటు అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆయాలు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

జూలపల్లి,ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రి ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి, ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో రామగుండం సిపి రేమా రాజేశ్వరి ఆదేశాల మేరకు గణేష్ నవరాత్రి ఉత్స వాలు, ఉత్స వాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ అన్నారు. ఆయా గ్రామాల్లో గణేష్ ఉత్స వ కమిటీలు తగు జాగ్రత్తలతో పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గణేష్ మండపాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు మండపాల నిర్మాణం ఏర్పాటు చేయడంలో విద్యుత్ తీగలు తగలకుండా నిమజ్జన సమయంలో సైతం వాగుల్లో నదుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అల్లర్లకు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడద్దని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల భక్త మండలి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని వార్త

## అంబేడ్కర్ నగర్ ఆయుష్మాన్ బారత్ శిబిరం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో బుధవారం అయుష్మాన్ భారత్ శిబిరాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే అయుష్మాన్ భారత్ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరం ద్వార వైద్య సిబ్బంది ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వారికి ఉచితంగా మందులు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వికె రవి, సీపతి బానయ్య, ఎఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కాళేశ్వరం బ్యాక్‌వాటర్‌పై ఖానాపూర్‌లో భూసేకరణపై విచారణ

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాళేశ్వరం ప్రాజెక్టు బా ్యక్ వాటర్‌తో వ్యవసాయ భూములు నీటమునుగుతుండటంతో మండలంలోని ఖానాపూర్ గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు భూసేకరణపై ప్రాథమిక విచారణ చేపట్టారు. కాళేశ్వరం బ్యాక్‌వాటర్ 119 మీటర్ల లెవల్ వద్ద గ్రామంలో 36ఎకరాలు భూసేకరణ జరుగుతుందని అదికారులు తెలిపారు. దీని విషయంలో గ్రామస్థులకు అభ్యంతరాలు ఉంటే ఆర్జీ చేసుకోవాలన్నారు. కాగా రైతులు తమ అభ్యంతరాలను వివరిస్తూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామంలో భూసేకరణ సక్రమంగా జరుగలేదని అధికారులు మళ్లీ రీసర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు రెవెన్యూ డిటి లక్ష్మి, ఆర్ఐ త్రివేణి, కారోబార్ శ్రీదర్, ఇరిగేషన్ అదికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరననగా టిడిపి నాయకుల నిరసన

మంథని - ప్రభాతవార్త

మాజీ ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కుట్రపూరితంగా అక్రమ అరెస్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేయించాడని అరెస్టుకు నిరసనగా బుధవారం మంథని టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరనన తెలిపారు. నియోజకవర్గం ఇంఛారీ ్జ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని చంద్రబాబు నాయుడిని కుట్రపూరితంగా ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెద్దపల్లి పార్లమెంటరి పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య,కమాన్‌పూర్ మండల అద్యక్షుడు మట్ట శంకర్, యువత అధ్యక్షుడు బడుగు మహేష్ తదితరలు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయాలని బస్సు ముందు ఆందోళన

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ వర్షంలో బస్సు ఆపి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమకారులకు సరైన న్యాయం జరగడం లేదని కరీంనగర్ అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారుడు కుక్క మల్లన్న మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని మెరుగైనా వైద్యం కోసం గాంధీ హస్పటల్ లో చేర్పించగా తుది శ్వాస విడిచారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తెలంగాణ ఉద్యమకారుల కోసం తన ప్రాణాన్ని అమర్పించిన మల్లన్న కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కనీసం ఇప్పుడైనా తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ ఉద్యమకారుల కోసం తన ప్రాణాన్ని అర్పించిన మల్లన్న కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కనీసం ఇప్పుడైనా తెలంగాణ సిఎం కేసీఆర్ ఉద్యమకారుల గురించి ఆలోచించాలని, ఉద్యమకారులు తెలంగాణ వచ్చింది ఇకనైనా మన బతుకులు మారతాయి అనుకుంటే మారడం లేదని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులు చిన్న చూపు చూడడం వల్లే ఉద్యమకారులు తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడానికి వెనకడమని, మళ్ళీ తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య, తొట్ల రాజ కొమురయ్య, కర్క మోహన్ రెడ్డి, పులగొర్ల ఐలయ్య, గట్టు రాము, రాహుల్, అంబుల శంకర్, సిరిసిటి సారయ్య గౌడ్, కొడూరి రాజా వీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటి అధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని మద్దులపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటి చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి ప్రారంభించారు. పశు వైద్య శిబిరంలో 418 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సంద్భంగా చైర్మన్ నిర్మల మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పాడి పశువుల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం అనూష మల్లారెడ్డి, ఎంపిటీసీ సభ్యులు గుర్రం స్వాతి తిరుపతి రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నంచర్ల సింగల్‌విండొ చైర్మన్ మంత్రి వేణుగోపాల్, నాయకులు లోక మల్లారెడ్డి, సోల్లేటి సంతోస్, కంబాల తిరుపతి, రాఘవరెడ్డి, లక్ష్మన్, పశు వైద్యధికారి శ్రీకాంత్, మార్కెట్ కార్యదర్శి యం.డి షైజుద్దీన్, వెటర్నరి సిబ్బంది సంతోష్, వినీత్, జానీ పాష, శంకరయ్య, తిరుపతి తదితరులు ఉన్నారు.



# మంత్రి కెటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త.

ఈ నెల 15వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మంత్రి కెటిఆర్ భారీ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని చందుర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య పిలుపు నిచ్చారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఏక కాలంగా 9 వైద్య కళాశాలలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో కెటిఆర్ చేతుల మీదుగా వైద్య కళాశాల ప్రారంభించబడటం ఎంతో సంతోషకరమని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు, కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు రెండు వేలకు పైగా తరలి రావాలని అన్నారు. విద్యలో జిల్లాని రాష్ట్రంలోనే అగ్రామిగా నిలుపుతున్న రాష్ట్ర మంత్రి కెటిఆర్‌కు విద్యార్థినీ, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జలగం కిషన్ రావు, బైరగోని రమేష్, లింగంపల్లి కరుణాకర్, లింగంపల్లి సత్యం, మ్యాకల పర్శ రాములు, బైరగోని రమేష్, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు దారం బాల్ రెడ్డి, మల్యాల గంగనర్సయ్య, మరంటి మల్లిక్ తదితరులున్నారు.



# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

చందుర్తి, ప్రభాతవార్త.

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికమని వేములవాడ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పులి రాంబాబు గౌడ్ అన్నారు. చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసి రిమాండ్ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు బుధవారం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక గాంధీ విగ్రహం ముందు తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నారా చంద్రబాబు నాయుడును వెంటనే బేషరతుగా విడుదల చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు.



చందుర్తి మండల టిడిపి అధ్యక్షులు నంబర్ వెంకటేష్, మెంగాని హన్మండ్లు, లింగపల్లి స్వామి, గడ్డం లక్ష్మీరాజం, లింగంపల్లి రవి, మ్రి రాజేశం, లక్కర్స్ రాములు, లింగంపల్లి రాములు, శంకరయ్య, రవి తదితరులున్నారు.

## బండపల్లిలో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేరా దేశ్ మేరా మట్టి అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. భారత దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతం నుంచి ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరించి, అమరవీరుల స్మారకార్థం నిర్మించబోయను స్మారక చిహ్నానికి బండపల్లి గ్రామం నుంచి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో సేకరించిన మట్టికి పూజలు నిర్వహించి, జిల్లా ఇన్‌ఛార్జి సిరికొండ శ్రీనివాస్‌కు బిజెపైఎం మండల అధ్యక్షులు అంబాల ఆధ్వర్యంలో సేకరించి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు రాకేష్, నాయకులు మ్యాకల బద్రి, తాడిశెట్టి ల్లోష్, కానరవు గౌతం, గడ్డం పరమేష్, త్రినేష్ తదితరులున్నారు.



# ధర్మపురి వార్త

## విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకే పాఠశాల క్రీడలు

- ఎంపిపి యూనెటి సంపత్ యాదవ్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : విద్యార్థుల్లో క్రీడలు అయిపోయిన పెంపొందించేందుకు ప్రభుత్వం పాఠశాల స్థాయి క్రీడలను ప్రోత్స హిస్తుందని ఎంపిపి యూనిటీ సంపత్‌యాదవ్ అన్నారు. కాల్వశ్రీరాంపూర్ జెడ్పి హైస్కూల్లో పాఠశాల స్థాయి క్రీడలను ఎంపిపి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జూకంటి శిరీష, సర్పంచ్ ఆర్డర్ శ్రీదేవి, ఎంపిటిసి సువర్ణ, రైతు సమితి మండల కన్వీనర్ దేవయ్య, ఎంఈవో రాజయ్య, హెచ్‌ఎం రమేష్, టీచర్లు సదానందం, జావేద్, దుర్గాప్రసాద్, ఆయా గ్రామాల ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉత్తరప్రదేశ్ ప్రజాప్రతినిధులు బృందం పర్యటన

ఎలిగేడు,ప్రభాతవార్త :



జాతీయ ఆవార్డు సాధించిన ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి ఉత్తరప్రదేశ్ ప్రజాప్రతినిధులు బృందం పర్యటించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిపై స్థానిక అధికారులు వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్డ రైతు వేదిక స్వచ్ఛభారత్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఎంపిపి తానుపర్తి స్రవంతి, సర్పంచి అర్పనపెల్లి వెంకటేశ్వరరావు, డిపిఒ చంద్రమౌళి, వేణుగోపాల్, ఎంపిఒ అనిల్‌రెడ్డి, డిటిం సురేందర్‌తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

గణేష్ ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై శ్రీనివాస్ కోరారు. ఆయా గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీలు తగు జాగ్రత్తలతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గణేష్ మండపాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు చేయడంల విద్యుత్ తీగలు తగలకుండా నిమజ్జన సమయంలో సైతం వాగుల్లో నదుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అల్లర్లకు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడద్దని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల భక్త మండలి పోలీసులు పాల్గొన్నారు.

## దుర్గం రమ్యకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం మడక గ్రామానికి చెందిన దుర్గం రమ్యకు ఎల్ఓసి 250000 చెక్కును ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పేద ప్రజల ఆరోగ్యమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర సిఎం కేసీఆర్ ప్రజల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ఘనత ఒక కేసీఆర్ కి దక్కిందని వారన్నారు. బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు నోముల ఇంద్రారెడ్డి, నంద క్రాంతి కుమార్, గ్రామ అధ్యక్షుడు గొర్ల కుమార్, మ్యాకల శివ కుమార్ పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటుకై నమోదు చేసుకోవాలి






- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మెడికోలు,నర్సింగ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.బుధవారం రోజున స్థానిక మెడికల్ కళాశాలలో జరిగిన ఆయుష్మాన్ భవ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం స్వీప్ కార్యాలయంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ,భారత ఎన్నికల ఆదేశాల మేరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొనే విధంగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ,నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వైద్య విద్యాభ్యాసానికి వచ్చిన 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోని వారు ఫారం-6లో గాని,ఓటర్ యాప్ ద్వారా గాని నమోదు చేసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంతో పాటు,ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఇవియం వినియోగంపై మెడికో లకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్,వివిధ శాఖల అధికారులు, వైద్య అధికారులు, వైద్యులు, మెడికల్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, మెడికోలు, నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

- జూనియర్ కళాశాలను ఆకస్మీకంగా తనిఖీ - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మోహన్

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఇంటర్‌లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సి హెచ్ మోహన్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాపౌట్స్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు శాతం ఎక్కువగా ఉండేలా ఆధ్యాపకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే, ఫలితాలను పొందగలడనీ అన్నారు. ఇంటర్ విద్యలోనే విద్యార్థులు మంచిని అలవాటు చేసుకోని, చెడును వదిలిపెట్టాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారన్నారు. విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన సాగించాలనీ, అప్పుడే విద్యార్థులు ఉత్తీర్ణ శాతం పెరగడంతో పాటు ఉత్తమ ఫలితాలను సాధిస్తామన్నారు. ప్రతి యేటా విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ యేడాది విద్యార్థులు ఆడ్మిషన్‌లు పెరిగినందున ఆధ్యాపకులను అభినందించారు.



అనంతరం ఆధ్యాపకుల డైయిరీలతో పాటు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ వై.లక్ష్మితో పాటు ఆధ్యాపకులు ఉన్నారు.

# మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంను విజయవంతం చేయాలి

- రేకుర్తి, వెలిచాల క్రాస్ రోడ్డు వద్ద నుండి వాహనాల దారి మళ్లింపు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్,ప్రభాతవార్త:** ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించనున్న మెడికల్ కళాశాల, 17న నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాలను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మెడికల్ కలాశాల ప్రారంభోత్సవం, తెలంగాణ సమైక్యత దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వర్చువల్ విధానం ద్వారా మెడికల్ కళాశాలను ప్రారంభించనున్న సందర్భంగా 15న ఉదయం రేకుర్తి బ్రిడ్జి నుండి మెడికల్ కళాశాల వరకు విద్యార్థులు, వైద్య విద్యార్థులు, ఆశా, ఏఎన్ఎం, స్వశక్తి సంఘ సభ్యులతో భారీ ర్యాలీ, అనంతరం జరగనున్న ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కళాశాలలో స్థలం ఎక్కువగా లేనందున ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చిన వారికి బిస్కెట్, మంచినీటిని అందించాలని, ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానాన్ని అందించడంతో పాటు సిటింగ్ ఏర్పాట్లను కూడా చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా





అయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఈ నెల 17న నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం కార్యక్రమంపై మాట్లాడుతూ.. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమంలో పిల్లలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చూడడంతోపాటు వివిధ శాఖల వారిగా నిర్వహించే కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్‌లతో పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కార్యక్రమానికి తీసుకురావడానికి బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ.. 15వ తేదీన కళాశాల వదదన ఏర్పాట్లను ముందుగానే చూసుకోవాలని, మెడికల్ కళాశాల నుండి కరీంనగర్ వరకు మార్గంలో కళాశాల ప్రారంభం దృష్ట్య వాహనాల రాకపోకలను నిలిపివేయడం జరుగుతుందని, అదే రోజు టెట్ పరీక్ష ఉన్నందున ఆ మార్గం గుండ పరీక్షను వ్రాయడానికి వచ్చే అభ్యర్థులు గమనించి వచ్చే వారు ముందుగానే కేంద్రానికి చేరుకునేలా బయలుదేరాలని సూచించారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, 15వ తేదీన జగిత్యాల నుండి వచ్చే వాహనాలను వెలిచాల క్రాస్ రోడ్డు బైపాస్ నుండి చింతకుంట మీదుగా కరీంనగర్ వెళ్లేలా, కరీంనగర్ నుండి వెళ్లే వాహనాలు రేకుర్తి నుండి చింతకుంట వెళ్లేలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ పవన్‌కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, సిపిఓ కొమురయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల 24లక్షల నిధులు మంజూరు



**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో సంఘ భవానాలకు, అభివృద్ధి పనులు చేసేందుకు రూ.2 కోట్ల 24 లక్షల నిధులు మంజూరైనట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. బుధవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఆయా పనుల ప్రోసిడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా గౌతమ్ రెడ్డి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గౌతమ్‌రెడ్డిని నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు బుధవారం జారి చేసింది.సాన్థిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించిన సత్యప్రసాద్ ఖమ్మం జిల్లా కు బదీలిపై వేళ్లారు.జడ్పి సిఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న గౌతమ్ రెడ్డిని సాన్థిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఉత్తర్వులు జారి చేయగా సమీకృత కార్యాలయంలో పూర్తి భాద్యతలు స్వీకరించారు. అనంతరం డిఆర్‌డివో శ్రీనివాస్, డిపివో రవీందర్, ఎంపిడివోలు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మత సామరస్యంతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

- గణేష్ మండపాల వద్ద ఊరేగింపు సమయంలో డిజేలకు అనుమతి లేదు

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** మత సామరస్యం,సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం పద్మనాయక పంక్షన్ హాల్‌లో వినయక మండప నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ గణేష్ చతుర్థి, మిలాద్ ఉల్‌నబి పండుగలు మత సామరస్యం,సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలని గణేష్ నిమజ్జనం మిలాద్ ఉన్ నబి వేడుకలు ఒకే రోజు వచ్చాయని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా జిల్లా పోలీస్ శాఖ తరుపున బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.గణేష్ మండపలను రోడ్డు అడ్డంగా ప్రజల వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నిర్వహణ కమిటి సభ్యులు సిసి కెమారలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మండపాలు విగ్రహాలు వద్ద విద్యుత్ వైర్ల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. గణేష్ మండపాల నిర్వహకులు కమిటి సభ్యులు వివరాలు మండపాల బాధ్యుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సిలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల్లో ,నిమార్జనం రోజున డీజేలకు అనుమతి లేదని ఎస్పి తెలిపారు. డిజే మండపాల్లో నిమర్జనం రోజు ఉపయెగిస్తే డిజే వారితో పాటు మండపాల నిర్వహకులను బైండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, సిఐ ఉపేందర్, ఎస్ఐ ప్రేమనందం,రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ క్షేత్రాలను పరిశీలించి హార్టికల్చర్ అధికారులు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను హార్టికల్చర్ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు చెందిన ఆయిల్ పామ్ చెట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఆయిల్ ఫామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం సింగల్ విండో చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి, ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, డిహెచ్ఎస్ఓ జగన్మోహన్ రెడ్డి, సిఈవో కేసు కల్యాణ్ కుమార్, ఎండి సిద్ధాంత్, రైతులు బొలినేని బుచ్చమ రావు తదితరులున్నారు.

